Published from Kakinada


# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఘనంగా పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

లోపలి పేజీలో


కాకినాడ KAKINADA

సంపుటి:01 | సంచిక:127 | గురువారం | మే 29, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.127 | Thursday | 29 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




- ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్
- మాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అని నినదించారు
- ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగువారికి పండుగ రోజు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుతాం
- మహానాడు 2వ రోజు ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్టీఆర్ 102 జయంతి సందర్భంగా ఘన నివాళులు
- ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపు

## ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు...

# తెలుగువారి ఆత్మ గౌరవం, పేదవారి గుండెల్లో తీపి జ్ఞాపకం



ప్రజాభూమిప్రతినిధి,కడప:

ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదని..తెలుగువారి ఆత్మ గౌరవం, పేదవారి గుండెల్లో తీపి జ్ఞాపకమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అని నినదించి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగువారికి పండుగ రోజని, ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజం ఒక్క టీడీపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు ఘనంగా నివాళులర్పించారు. మహానాడు వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగు తేజం, పౌరుషం, ఆత్మగౌరవం ఎన్టీఆర్ మహానాడుకు సముద్రంలా పోటెత్తి వచ్చిన తెలుగు తమ్ముళ్లకు, చెల్లెమ్మలకు, టీడీపీ వీరాభిమానులకు అందరికీ నమస్కారం. మహానాడు తొలి రోజు పలు కీలక అంశాలపై మనం చర్చించుకున్నాం. నిన్నటి మహానాడు చర్చలు ఎంతో అర్థవంతంగా, పార్టీని మరింత బలోపేతం చేసేలా...రాష్ట్ర ప్రజలకు మేలు చేసేలా సాగాయి. ఈ రోజు మన పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు తేజం, తెలుగు ప్రజల ఆత్మగౌరవ శిఖరం, తెలుగు పౌరుషం, సినీ-రాజకీయ సార్వభౌముడు... నందమూరి తారక రామారావు జయంతి. మహనీయులు, కారణ జన్ములు ఎన్టీఆర్ గారికి మహానాడు వేదికగా ఘన నివాళులు అర్పిద్దాం. సాధారణంగా ఒక వ్యక్తిని గాని, ఒక సినిమా హీరోను గాని, ఒక రాజకీయ నాయుకుడిని గాని కొంత మంది వ్యక్తులు, కొన్ని సమూహాలు, కొన్ని వర్గాలు అభిమానిస్తాయి. కానీ తెలుగు జాతి మొత్తం అభిమానించే, ఆరాధించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికే పండుగ రోజు.

మిగతా 2లో



## మరోసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

### - 'మహానాడు'లో ప్రమాణ స్వీకారం

ప్రజాభూమిప్రతినిధి,కడప:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల ప్రకటించారు. అనంతరం చంద్రబాబు అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టీడీపీలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది.

## 24 గంటల్లో వాయుగుండం – పలు జిల్లాల్లో వారం పాటు వర్షాలు!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

నైరుతి రుతుపవనాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తిగా వ్యాపించాయి. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం రాగల 24 గంటల్లో ఉత్తర దిశగా ప్రయాణించి వాయుగుండంగా మారే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఈ ప్రభావంతో ఉత్తర, దక్షిణ కోస్తాలో వారం పాటు రోజులు చెదురు మదురు వర్షాలు పడే అవకాశముందంటుని వాతా వరణ శాఖ అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు.

40-50 కి.మీ. వేగంతో ఎదురుగాలులు: ఈ క్రమంలో జగన్నాథ్ కుమార్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం 24 గంటల్లో ఉత్తర దిశగా ప్రయాణించి వాయుగుండంగా మారుతుందని తెలిపారు. ఉత్తర, దక్షిణ కోస్తాలో వారం పాటు చెదురుమదురు వర్షాలు పడతాయని వెల్లడించారు.



రెండు రోజుల్లో కోస్తాంధ్ర తీరం వెంబడి 40-50 కి.మీ. వేగంతో ఎదురుగాలులు వీస్తాయని హెచ్చరిం చారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం జిల్లా, విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకి నాడ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడతాయని తెలిపారు. గడిచిన 24 గంటల్లో అత్యధిక వర్షపాతం టెక్కలిలో 14 సెం.మీ. నమోదు అయిందని జగన్నాథ్ కుమార్ తెలిపారు

## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు: పేర్నినాని

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని సీఎం చంద్రబాబును ఉద్దేశించి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒకరోజు చంద్రబాబును ఆయన కుమారుడు, మంత్రి లోకేశ్ గద్దె దించడం ఖాయమని అన్నారు. శిశుపాలుడి పాపాలు పెరిగినట్టు లెక్కకు మించి పాపాలు చేస్తున్నారని అన్నారు. చక్రవడ్డీతో సహా ఆ పాపాలకు పర్యవసానం దారుణాతి దారుణంగా అనుభవిస్తారని తెలిపారు.

మిగతా 2లో



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఇవాళ మహానాడు 2025 ప్రాంగణంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు 'యువగళం' పాదయాత్ర కాఫీ టేబుల్ బుక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల ఆదరాభిమానాలను గుర్తుచేసుకున్నారు.ఈ పుస్తకాన్ని తనకు స్ఫూర్తిప్రదాత అయిన చంద్రబాబుకు అందించడం ఎంతో సంతోషంగా ఉందని లోకేశ్ తెలిపారు. పుస్తకంలోని అనేక కథనాలు, చిత్రాలు తనకు గత జ్ఞాపకాలను గుర్తుకు తెస్తున్నాయని, అదే సమయంలో తనపై ఉంచిన అపారమైన బాధ్యతను కూడా స్ఫురణకు తెస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర ఆసాంతం తనకు అండగా నిలిచి, నాపై ప్రేమ, ఆప్యాయతలను కురిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నారా లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మహానాడు వంటి కీలకమైన సందర్భంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం, తొలి ప్రతిని చంద్రబాబుకు అందించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.

## తిట్టడం గొప్ప కాదు..హామీల నెరవేర్చడమే హీరోయిజం

చంద్రబాబు ఏడాది పాలనలో అన్నీ దారుణాలే

ఇది దౌర్భాగ్యపు పాలన

ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి

మన హయాంలో.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చినా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం

99 శాతం హామీలను అమలు



చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం

చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు


రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం

ఈ సారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వైయస్ జగన్

2

## ఎన్టీఆర్ నుంచి ఎంతో ప్రేరణ పొందాం: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ:ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు, దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను సాధిం చేందుకు కృషి చేస్తోందని వివరించారు.యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, సంక్షే మానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నంద మూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పి స్తున్నా నని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజలకు కూడు, గూడు, దుస్తులు అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అని కొనియాడారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్ అని అన్నారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చారని, మండల వ్యవస్థతో పా లనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లారన్నారు. పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచారని, రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చారని గుర్తు చేశారు. ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే ''నా తెలుగు జాతి సగౌర వంగా తలెత్తుకు నిలబడాలి'' అనే సంకల్పమేని చెప్పారు.చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయు డు అన్న ఎన్టీఆర్ అని కీర్తించారు. ఈ నాటికీ తెలుగుదేశం ఉ జ్వలంగా ప్రకాశిస్తోందంటే అది ఆయన ఆశీర్వాదబలమేనని కొనియాడారు. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహ ర్నిశలూ కష్టపడుతూనే ఉన్నామని, సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నామన్నారు. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావుకు మరోసారి ఘన నివాళి అర్పిస్తున్నానని తెలిపారు.

ప్రజాభూమి

## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు: పేర్నినాని

మొదటిపేజీ తరువాయి

ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, కాంగ్రెస్ నుంచి పెద్దాయన కాళ్ల వద్దకు చేరిన పెద్ద కోవర్టు అని విమర్శించారు. చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని, ఆ పాపాల వల్లనే పై నుంచి



ఎన్‌టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని అన్నారు. రేపో మాపో సీఎం కుర్చీలోంచి కూడా లాగేసే రోజు వస్తుందని తెలిపారు. టీడీపీలో ఆధిపత్య పోరు కారణంగానే పల్నాడులో జంట హత్యలు జరిగాయని పేర్నినాని చెప్పారు. కేసులో దుర్మార్గంగా పిన్నెల్లి సోదరులను ఇరికించారని దుయ్యబట్టారు. టీడీపీ వాళ్లు చంపుకుని వైసీపీ నేతలపై కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.

# సంపాదకీయం

## తెలుగు రాష్ట్రాల్లో ఎవరికీ సాధ్యం కానీ అరుదైన రికార్డు ఎన్టీఆర్ సొంతం



నందమూరి తారక రామరావు.. తెలుగు ప్రజలకు ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. కథా నాయకుడిగా, రాజకీయ నాయకుడిగా చరిత్రపై చెరగని ముద్ర వేశారు ఎన్టీఆర్. సినిమాల్లో ఎన్నో అపురూప పాత్రలను పోషించి విశ్వ విఖ్యాత నట సార్వభౌమ కీర్తిని సంపాదించుకున్నారు. అలాగే రాజకీయాల్లోకి వచ్చి అంతకంటే ఎక్కువ పేరును గడించారు. తెలుగు వారి ఆత్మ గౌరవ ప్రతీక అంటూ టీడీపీ పార్టీని ఏర్పాటు చేసి, కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి సంచలనం సృష్టించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పేదలకు నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే అందించే విధంగా రూ. 2 కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. హిందూ వారసత్వ చట్టానికి అనుగుణంగా స్త్రీలకు కూడా తండ్రి ఆస్తిలో సమాన హక్కు ఉండాలి అనే సంస్కరణను రాష్ట్రంలో మొదటగా ప్రవేశపెట్టిన వారిలో ఎన్టీఆర్ ఒకరు. ఇది తరువాత దేశవ్యాప్తంగా చట్టంగా మారింది. ఎన్టీఆర్ పాలనలో మద్యం విక్రయాన్ని పూర్తిగా నిషేధించే నిర్ణయం తీసుకున్నారు. మహిళలకు రాజకీయాల్లో చోటు కల్పించడంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారు. ముఖ్యంగా జిల్లా పరిషత్తుల, మండల స్థాయి సంస్కరణల ద్వారా మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించారు. గ్రామ స్థాయిలో పాలనకు సమర్ధంగా మద్దతుగా మండలాలుగా పంచాయతీ వ్యవస్థను పునర్నిర్మించారు, ఇది స్థానిక పరిపాలనలో భాగస్వామ్యాన్ని పెంచింది. ఇలా చెప్పు కుంటూ పోతే ఎన్నో సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచారు ఎన్టీఆర్. 1994 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి ఎన్టీఆర్ మరో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 1984 ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ హవా సాగితే.. ఆంధ్ర ప్రదేశ్ లో టీడీపీ ప్రభంజనం వీచింది. లోక్‌సభ ఓ పార్టీ ప్రధాన ప్రతి పక్షంగా వ్యవహరించడం అదే మొదటి మరియు చివరి సారి అని చెప్పాలి. 80వ దశకం చివర్లో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆయన ఆధ్వర్యంలో వీపీ సింగ్ ప్రభుత్వం ఏర్పడింది. ఆ రకంగా జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పారు అన్నగారు.ఎన్టీఆర్ ఎంట్రీతో పాలిటిక్స్ లో సినీ నటులకు వాల్యూ పెరిగింది. ఆయన కంటే ముందు కొంత మంది నటులు పాలిటిక్స్ లో సత్తా చాటారు. ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీకే దక్కుతుంది. తెలుగు దేశం పార్టీ ఛీఫ్‌గా చైతన్య రథంపై ఆయన చేసిన యాత్ర రాజకీయాల్లో సంచలనం క్రియేట్ చేసింది. అద్వానీ మిగతా నాయకులకు రథయాత్రలకు ఎన్టీఆర్ చైతన్య రథయాత్ర ప్రేరణ అని చెప్పాలి. తెలుగు దేశం పార్టీ 1983 నుంచి 2024 వరకు పది ఎన్నికల్లో 6 సార్లు విజయం సాధించింది. 4 సార్లు ప్రతిపక్ష పాత్రను పోషించింది. సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్‌లో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రికార్డు అన్న ఎన్టీఆర్ సొంతం.గత 43 యేళ్లుగా ఆయన స్థాపించిన తెలుగు దేశం అనే ప్రాంతీయ పార్టీ ఇప్పటికీ రాజకీయ యవ నికపై రెపరెప లాడుతోంది. మొత్తం గా తన రాజకీయ జీవితం లో నాలుగు సార్లు ఎన్నికలను ఎదుర్కొని మూడు సార్లు విజయం సాధించారు. ఒకసారి ప్రతిపక్ష పాత్రను పోషించారు ఎన్టీఆర్. ఎన్టీఆర్ 13 యేళ్ల రాజకీయా జీవితంలో 4 సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. 1983 తో తొలిసారి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 1984లో ఆపై 1985 వరుసగా మూడేళ్లు ఆంధ్ర ప్రదేశ్ గా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కింది.ఎన్టీఆర్.. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఈ పేరుకు పెద్ద హిస్టరే ఉంది. సినిమాల్లో ఎన్నో బ్లాక్ బస్టర్స్‌తో రికార్డ్స్ క్రియేట్ చేసిన అన్న ఎన్టీఆర్.. పొలిటికల్ గా సరికొత్త ట్రెండ్ సెట్ చేసారు. రామారావు సినిమాల్లో ఎవరికీ సాధ్యం కానీ రికార్డులను సెట్ చేశారు. అదే టైమ్ లో పాలిటిక్స్ లో అతి తక్కువ టైమ్‌లో పెను సంచలనమే క్రియేట్ చేసింది.

## ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు...
## తెలుగువారి ఆత్మ గౌరవం, పేదవారి గుండెల్లో తీపి జ్ఞాపకం

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ స్మరించుకునే రోజు. మనకు తెలిసిన, మన కళ్ల ముందు కనిపించిన యుగపురుషుడు ఎన్టీఆర్. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం మనం చరిత్రలో చూడలేదు.సినీ-రాజకీయాల్లో సింహం : ఎన్టీఆర్ జీవితంలో ఎన్నో మలుపులు – మరెన్నో మెరుపులు, ఇంకెవరి జీవితంలో లేని మజిలీలున్నాయి. ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగిగా ప్రస్థానం మొదలుపెట్టి.. తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్ట్‌గా ఎదగడం.. ప్రజల కోసం పార్టీ పెట్టి ముఖ్యమంత్రి కావడం.. అనితరసాధ్యం. ఎన్టీఆర్ జీవితం పూల పాన్పు కాదు...నిరంతర పోరాటంతోనే ఎదిగారు. స్వీయ క్రమశిక్షణ, నీతి నిజాయితీ, పట్టుదల ఆయన ఆభరణాలు. పాలు అమ్ముతూ చదువుకున్నా, ప్రభుత్వ ఉద్యోగం చేసినా, సినిమాల్లో నటించినా, రాజకీయాల్లోకి వచ్చినా ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని వీడలేదు. ఒక సామాన్య రైతుబిడ్డగా పుట్టి.. 33 ఏళ్లు వెండితెర జీవితంలోనూ, 14 ఏళ్లు రాజకీయ జీవితంలోనూ అద్వితీయ చరిత్ర సృష్టించారు. అందుకే, ఎన్టీఆర్ పేరు తలుచుకుంటే చాలు... నరాల్లో ఉత్తేజం వస్తుంది. కొండనైనా ఢీ కొట్టగలం అనేంతగా ఆత్మవిశ్వాసం వస్తుంది. పట్టుదల వస్తుంది. ఎన్టీఆర్ విగ్రహం ఒకసారి చూసి మీరు ఏ సంకల్పం చేసినా అది సాధించే శక్తి మీకు వస్తుంది.చైతన్య రథంపై తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ నాటి అవినీతి రాజకీయాలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన గర్జించారు. ఆయన ప్రసంగాలు చూస్తుంటే ఆకాశం ఉరిమినట్టు ఉండేది. పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన రికార్డ్ సృష్టించిన వ్యక్తి ఒక్క ఎన్టీఆర్ మాత్రమే. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసాఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా. రైతుకు నేస్తం.. తాడిత పీడితులకు ధైర్యం... యువతకు భవిష్యత్తు... మహిళలకు అండ... కార్మికులకు అభయం.... అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు మన ఎన్టీఆర్ . తనను వెండితెర ఇలవేల్పు చేసిన తెలుగుప్రజల రుణం తీర్చుకునేందుకు ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అందుకే ఎంత కష్టమైనా వెనకడుగు వేయలేదు. 60 ఏళ్ల మయసులో రాజకీయాల్లోకి వచ్చి చరిత్ర సృష్టించారు. అవినీతి రాజకీయాలను కడిగి పారేయాలని పట్టుదలే ఆయన్ను రాజకీయాల్లో తీసుకొచ్చింది. 'సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు' అనేది పార్టీ సిద్ధాంతంగా మార్చారు. అధికారం అంటే బాధ్యత అని చాటి చెప్పారు. పదవి అంటే సేవ చేసే అవకాశమని నిరూపించారు. పాలకులు అంటే సేవకులు అని చెప్పి దేశ రాజకీయాల అర్థాన్నే మార్చిన నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ పార్టీ పెట్టి....కూడు గూడు గుడ్డ తన విధానం అన్నారు. పార్టీ గుర్తులో ఇల్లు, నాగలి, చక్రం తో తన ప్రాధాన్యాలు వివరించారు. 43 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూపొందించిన జెండా శాశ్వతంగా ఉంటుంది. తెలుగుజాతి ఉన్నంతవరకూ ఎన్టీఆర్ గుర్తుంటాడు. ఈ జెండా ప్రజలకు సేవ చేస్తుంది. రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాందిపసుపు జెండా అంటే...దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలికిన జెండా! పసుపు జెండా అంటే....తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన జెండా, తెలుగవారిలో ఆత్మవిశ్వాసాన్ని చాటి చెప్పిన జెండా. పసుపు జెండా అంటే....ఆడబిడ్డలకు అండగా నిలిచిన జెండా...పసుపు జెండా అంటే....రైతన్నల కన్నీరు తుడిచి వెన్నంటే ఉన్న జెండా... పసుపు జెండా అంటే...విజన్ తో తెలుగుజాతికి విజయాన్నిచ్చిన జెండా! తెలుగు ప్రజల నమ్మకం, విశ్వాసం, భవిష్యత్, భరోసా! ఆ జెండా చూస్తుంటు ఎక్కడ లేని విశ్వాసం వస్తుంది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన తో పాలనలో కొత్త ఒరవడికి ఎన్టీఆర్ ఆద్యులుగా నిలిచారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలని రెండు రూపాయలకు కిలో బియ్యం తెచ్చారు. అందరికీ పక్కా ఇళ్లు... బడుగులకు జనతా వస్త్రాలు అందించారు. వృద్ధాప్య పెన్షన్లు, రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, గురుకుల పాఠశాలల ఏర్పాటు, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మహిళలకు ఆస్తి హక్కు... సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఉద్యోగాల కల్పన, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం... ఇలా సంక్షేమాన్ని - అభివృద్ధిని సమతుల్యం చేశారు. పటేల్ `పట్వారి వ్యవస్థ రద్దు, సింగిల్ విండో విధానం, బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది ఎన్‌టిఆరే. రాజకీయాల్లోకి రాకముందే ప్రజా సేవ :రాజకీయాల్లోకి రాకముందు కూడా ఎన్టీఆర్ ప్రజల కష్టాల గురించే ఆలోచించేవారు. అందుకే ప్రజలు కష్టాల్లో ఉంటే నేనున్నానంటూ ముందుకొచ్చి సాయం చేసేవారు. 1952 సంవత్సరంలో రాయలసీమలో కరువు వచ్చినప్పుడు,1962లో భారత్`చైనా మధ్య యుద్ధం జరిగినప్పుడూ విరాళాలు సేకరించారు. 1965లో భారత్ పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు, 1972లో రాష్ట్రంలో కరువు వచ్చినప్పుడు, 1977లో దివిసీమ ఉప్పెన సంభవించినప్పుడు వేలాది మంది చనిపోయారు. ఆ సమయంలో నేనున్నానని అండగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ . మార్చి 29, 1982లో టీడీపీ ఏర్పడిన రోజు . ఈ మార్చికి 43 ఏళ్లయింది. 4 దశాబ్ధాల్లో ఎన్నో మైలురాళ్లు దాటాం. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్నాం. ఆయన స్ఫూర్తితోనే సంక్షేమానికి, సంస్కరణలకు పెద్దపీట వేస్తున్నాం. 2024లో ప్రజలిచ్చిన తీర్పుతో విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ముందుకెళ్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం మన నాయకుడు తపించారు. ఆయన ఆశయం కోసం శాశ్వతంగా పేదరిక నిర్మూలన చేసి ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతి ఒక్కరి జీవితంలో జీవన ప్రమాణాలు పెంచాలనేది టీడీపీ సంకల్పం. నా తెలుగు కుటుంబం , ఆరు శాసనాలు... ఈ రెండు గేమ్ ఛేంజర్ గా తయారవుతాయి. ఎన్టీఆర్ ఆశీస్సులు మనపై ఎప్పుడూ ఉంటాయి. 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రభాగంలో తెలుగు జాతి నిలుస్తుంది. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పిస్తూ, ఉన్నతంగా ఎదగాలి, విజయం సాధించాలని ఈ కడప మహానాడులో సంకల్పం తీసుకుందామని సీఎం చంద్రబాబు అన్నారు.

## తిట్టడం గొప్ప కాదు..హామీల నెరవేర్చడమే హీరోయిజం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు. మహానాడు పేరుతో తెలుగు డ్రామా పార్టీ కడపజిల్లాలో కార్యక్రమం చేస్తున్నారు. హీరోయిజం అంటే కడప జిల్లాలో మహానాడు పెట్టడం కాదు. హీరోయిజం అంటే ఇచ్చిన హామీలను నెరవేర్చడం. అంతే తప్ప సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం హీరోయిజం ఎలా అవుతుంది? చంద్రబాబూ గుర్తుపెట్టుకో. మీ కార్యకర్తను ఇంటింటికీ తిప్పే సత్తా ఉందా అని ప్రశ్నిస్తున్నాను. ఇది వైయస్సార్‌సీపీ ప్రభుత్వానికి, చంద్ర బాబు ప్రభుత్వానికి తేడా.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మున్సిపాలిటీ, అన్నమయ్య జిల్లా మదనపల్లె మున్సిపాలిటీ, కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ, శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలానికి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. ''రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మీ అందరికీ తెలిసిందే. రాజకీయాల్లో విలువలు, విశ్వ స నీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మన హయాంలో.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయం లోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టుగా చేశాం. 99 శాతం హామీలను అమలు చేశాం. అంత గొప్పగా ప్రజలకు మే లు చేశాం. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం.

### మీ అందరికీ హ్యాట్సాఫ్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ఏడాదిగా దౌర్భాగ్యపు పాలన చేస్తున్నారు. ఆయన ప్రానిధ్యం వహిస్తున్న కుప్పం నుంచే అరాచకాలను ప్రోత్సహించాడు. ఇలాంటి పరిస్థితుల్లో మన పార్టీల్లో చిన్న చిన్న పదవుల్లో ఉన్నవారు చంద్రబాబు కుట్రలకు తలొగ్గక విలువలు చాటారు. అందుకు మీ అందరికీ హ్యాట్సాఫ్ చెప్తున్నా. ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదు. చంద్రబాబు పాలనకు, మన పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు మంచి చేశామన్న తృప్తి మనకు ఉంది. వైఎస్సార్‌సీపీ కి చెందిన ఏ కార్యకర్త అయినా, ఏ నాయకుడు అయినా రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి పలానా వైఎస్సార్‌సీపీ వాళ్లం అని చెప్పే ధైర్యం ఉంది. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా?. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యలు చెప్పి, ఎక్కువ పరిష్కారాలు పొందిన వాళ్లు టీడీపీ వాళ్లే. ఎమ్మెల్యేలు వద్దన్నా.. వారికి మనం మంచి చేశామని గుర్తు చేశారు.ఈరోజు చంద్రబాబు అన్యాయాలు చేస్తున్నారు. దీనికి వడ్డీ సహా చెల్లిస్తాం. అప్పుడే మరోసారి ఇలాంటి తప్పులు చేయడానికి భయపడతారు'' అని వైయస్ జగన్ అన్నారు.

### హామీల అమలు ఊసే లేదు

చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు.143 హామీలను పూర్తిగా పక్కనపెట్టారు.చిన్నహామీ అయిన ఉచిత బస్సుకోసం కూడా ప్రజలు ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సిలెండర్లు కూడా సరిగ్గా ఇవ్వలేకపోయారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువులు అటకెక్కాయి. సీబీఎస్‌ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపో యాయి. మా హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రియింబర్స్ మెంట్ ఇచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వంలో అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. ఫీజు రియంబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. చదివించలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఆరోగ్య శ్రీని కూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. పేషెంట్లకు ఆరోగ్య శ్రీ అందని పరిస్థితి నెలకొంది. పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఏడాది కాలంగా రైతు భరోసా లేదు. ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదు. ధాన్యానికి కనీస మద్దతు ధరే కాదు, జీఎల్టీ రూపంలో ప్రతి ఎకరాకు రూ.1౦వేలు అదనంగా రైతుకు వచ్చేది. మిరప, పత్తి, చీనీ, టమోటో.. పొగాకు.. ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు ధరలు రాడంలేదు. రైతు బతుకు దళారీ పాలయ్యింది. ఏడాది కాలంలో ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వలేకపోయారు. ఉన్న ఉద్యోగాలూ పీకేస్తున్నారు. 2.6 లక్షల మంది వాలంటీర్లు, 15వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్లు, రేషన్ వాహనాల మీద ఆధారపడ్డ 20వేల మంది ఇలా మొత్తంగా 3లక్షల ఉద్యోగాలను తీసేశారు. మన పాలనలో ఉద్యోగస్తుల్లో చంద్రబాబు విషం నింపారు. ఇప్పుడు ఒక్కరికీ ఐఆర్ ఇచ్చిన పాపాన పోలేదు, పీఆర్‌సీ లేదు. మూడు డీఏలు పెండింగ్, బకాయిలు పెండింగ్. చంద్రబాబును ఎందుకు తెచ్చుకున్నామని ఉద్యోగులు తలపట్టుకుంటున్నారు. ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, రాజధాని పనులు.. లిక్కర్ ఇలా దేన్నీ వదలకుండా దోచేస్తున్నారు.

వైయస్ఆర్‌సీపీ హయాంలో మనం రూ.2.73లక్షల కోట్లు డీబీటీ చేశాం. వైయస్ జగన్ చేశాడు, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు. మరణం తర్వాత ప్రతి ఇంట్లో నేను బతికే ఉండాలని ఆశపడ్డాను. అందుకే నేను ఇచ్చిన మాట నిలబెట్టుకోగలిగాను. కానీ చంద్రబాబు బటన్ నొక్కడంలేదు, దోచేసుకోవడం, దోచేసినది పంచేసుకోవడం చేస్తున్నాడు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయాలు కూడా తగ్గిపోయాయి. దేశం మొత్తం 11 శాతం పెరిగితే.. మనకు 3శాతం పెరిగాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు టీడీపీకి చెందిన గజ దొంగల ముఠా జేబుల్లోకి పోతోంది'' అని వైయస్ జగన్ అన్నారు.

### రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్టులు ఇద్దాం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. వైయస్ఆర్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. `రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరులో హత్యలు జరిగాయి. హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు. టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు మన పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లిమీద కేసులు పెట్టారు. ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రిని కాకాణిని అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారు.ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోంది` అని వైయస్ జగన్ అన్నారు.

### కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం

ఈ సారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం. కార్యకర్తలకు జరిగిన ప్రతి కష్టం, ప్రతి అన్యాయాన్ని గమనిస్తున్నాం. అన్యాయం ఎవరు చేసినా.. మీకు ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండి. మనం వచ్చిన తర్వాత కచ్చితంగా వడ్డీ సహా రిటర్న్ గిఫ్ట్ లు ఇస్తాం. చేసినవాళ్లే కాదు, వీళ్లతో కుట్రలు పన్నుతూ చేయించనవారికూడా సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్డ్ అయినా సరే చట్టం ముందు నిలబెడతాం. అన్యాయాలు చేయడానిక వీరికి యూనిఫాం ఇవ్వలేదు. న్యాయంగా, ధర్మంగా విధులు చేయడానికి వీరికి యూనిఫాం ఇచ్చింది'' అని వైయస్ జగన్ అన్నారు.



ప్రజాభూమి


# టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

ప్రజా భూమి విశాఖ



స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి , విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, ఉత్తరం నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ , నక్క కనకరాజు, పి జయరాజ్ జాన్, నడిగట్ల శంకర్రావు, పీవీ వసంతరావు , వానపల్లి ఫణి గాయత్రీ కుమారి, ముస్నం బాలాజీ , గొర్లి నాగమణి , జఫ్ రూల్లా, మోర్తా రాజారావు , పి శ్రీనివాసరావు, శ్రీదేవి , అప్పలరాజు నాయకులు తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.

# అభాగ్యలపాలిట ఆపద్బాంధవుడు "వాసుపల్లి"

## మెడికల్ ఖర్చులకు రూ. 5000, కుమార్తెకు ఉద్యోగం

## పేద కుటుంబానికి ఆసరా కల్పించిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్

ప్రజా భూమి విశాఖ



కనీసం పోషణ ఖర్చులు కూడా లేని ఓ పేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తక్షణ సాయం కింద రూ. 5000 అందజేసి భరోసా కల్పించారు. 39 వ వార్డు అధ్యకుడి ముజీబ్ ఖాన్ సమక్షంలో ఆవార్డు కోట వీధి కి చెందిన కర్రీ ఆదిలక్ష్మి, ఆమె కుమార్తె జాహ్నవి ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి ని కలిశారు. వాళ్ల ప్రస్తుత పరిస్థితి చూసి చలించిన వాసుపల్లి గణేష్ కుమార్ సూచనలు మేరకు వైజాగ్ పటం క్లబ్ ప్రెసిడెంట్, వైయస్సార్ టి యు సి అధ్యక్షుడు రాజుపాత్రుడు తో ఆమె కుమార్తెకి ఉద్యోగం, 39 వ వార్డు ముజీబ్ ఖాన్ ఇంటికి నెల సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆదిలక్ష్మి మూడు సంవత్సరాల నుంచి కనీసం మందులు ఖర్చులు లేక ఇబ్బంది పడుతుందన్న విషయం తెలుసుకొని ఉచితంగా అవసరమైన మందులు అందిస్తామని చెప్పి వాసుపల్లి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇటువంటి నిరుపేదలు కూడా సంక్షేమ పథకాలు అందుకొని కుటుంబ పోషణ గడిపే వారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఆసరా కూడా ఎన్నో పేద కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని వాసుపల్లి గణేష్ కుమార్ మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి కైనా పవన్ కళ్యాణ్ చంద్రబాబు తో పేదలకు మహిళలకు అందాల్సిన సంక్షేమ పథకాలు చేర వెయ్యాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ ను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు 42వ వార్డు అధ్యక్షుడు బి శెట్టి ప్రసాద్, ఆంజనేయస్వామి టెంపుల్ చైర్మన్ వద్దాది దిలీప్, జిల్లా కార్యదర్శి గురజాపు రవి, సౌత్ సోషల్ మీడియా దేవర మహేష్, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు అప్పారావు అంబటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు తెలుగు శక్తి ఘన నివాళి

## చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలి

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆకాంక్ష

ప్రజా భూమి విశాఖ



తెలుగు శక్తి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 102వ జయంతి నిర్వహించారు. బుధవారం ఉదయం.. రామకృష్ణ బీచ్ లోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా రామ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జయంతిని ప్రతి ఏటా పండుగలా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ రోజున సంక్రాంతి, దసరా దీపావళి ఒకేసారి వచ్చినట్టుగా ఉందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల సంతోషానికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా నందమూరి తారకరామారావు జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించాలని తెలుగు శక్తి ఎంతో ప్రయత్నం చేసిందన్నారు. తనను కొంతమంది వైసిపి కోవర్టు అని ఆరోపించినప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ పట్ల తన నిబద్ధత ఏమిటో చాటుకుంటున్నానని తెలియజేస్తూ.. తన తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్డును మీడియా ముందు ప్రదర్శించారు. తను నిజంగా వైసిపి కోవర్ట్ అయితే అన్న నందమూరి తారకరామారావు జయంతిని ప్రభుత్వ పండుగ నిర్వహించాలని పోరాటం చేస్తానా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కోడే బాబురావు డాక్టర్ పెంటకోట త్రినాధ రావు, రావి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కింగ్ జార్జ్ ఆసుపత్రిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



కింగ్ జార్జ్ ఆసుపత్రిలో పూజ్యనీయులైన పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. సూపరింటెండెంట్ డా. పి. శివానంద దివంగత నాయకుని చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించడం జరిగినది. కార్యక్రమం లో భాగముగా దివంగత నాయకుడు ని స్మరిస్తూ పలువురు అధికారులు ప్రసంగించడం జరిగినది, అనంతరం డా. పి. శివానంద ప్రసంగిస్తూ, ఎన్. టి. ఆర్ బాల్యం నుండి ఆయన అద్భుతమైన విజయాల వరకు సాగిన ప్రస్థానాన్ని వివరించారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. డి . రాధా కృష్ణన్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. యు. శ్రీహరి , డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. జి. మెహర్ కుమార్ , ఆర్ ఎం ఓ డా.ఏ. రాజేష్ , అడ్మినిస్ట్రేటర్ శ్రీ. బి. వెంకట రమణ , అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి. బి. సతీ సుమతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ.సూరి మంగరాజు , నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి. పద్మావతి, నర్సింగ్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ కు సర్వం సిద్ధం కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఖరీఫ్ సీజన్లో తూర్పు గోదావరి జిల్లా రైతులకు అవసరమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నట్టు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 73 వేల 812 హెక్టార్ల విస్తీర్ణంలో సాగుకానున్న వరి పంటకు అవసరమైన 36,906 క్వింటాళ్ల విత్తనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఇందులో ప్రైవేటు డీలర్స్ ద్వారా 3,690 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేయనున్నట్లు చెప్పారు. రైతు నుంచి రైతుకి 32 వేల 816 క్వింటాళ్ల విత్తనాలు వినియోగించడానికి సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా 400 క్వింటాళ్ల విత్తనాలను జూన్ మొదటి వారంలో రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకి సబ్సిడీపై అందించనున్నామని ఆమె తెలిపారు.

# ప్రజలకు అందుతున్న సేవలలో లోపాలు సరిదిద్దాలి

**ప్రజలతో ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన సముచితంగా ఉండాలి**

**విద్యుత్, ఇసుక, అన్నా క్యాంటీన్లు, పింఛన్లు, పురపాలక ,పోలీస్, ఆర్టీసీ సేవలపై సమీక్ష**

**మెరుగైన ఫలితాలు సాధిస్తున్న పంచాయతీరాజ్ శాఖకు ప్రత్యేక అభినందన**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రజాభిప్రాయ సర్వేలో ప్రజలకు సంబంధించిన సేవలు సరిగా లేవని పేర్కొన్న అంశాలను గుర్తించి ఆ లోపాలను సరిదిద్దాలని భవిష్యత్తు వెలువడే ప్రజాభిప్రాయ సర్వేలలో మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సానుకూల ప్రజాభిప్రాయ సర్వే (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వే) పై కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.. ప్రతికూల స్పందన (నెగిటివ్ ఫీడ్ బ్యాక్) ఎక్కడ వచ్చిందో గుర్తించి వాటిపై దృష్టి సారించాలని, అది సానుకూల స్పందనగా (పాజిటివ్ ఫీడ్ బ్యాక్) మారేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల సిబ్బంది ప్రవర్తన బాగుండాలని, వారు అందుబాటులో ఉండాలని, ఏ రూపంలోనూ నగదు స్వీకరణను ప్రోత్సహించరాదని చెప్పారు. ప్రవర్తన సరిగా లేని సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తున్న అంశాన్ని వారికి తెలియజేసి వారిలో మార్పు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులకు ఉందని కలెక్టర్ అన్నారు. విద్యుత్ అంశంలో అధిక తక్కువ ఓల్టేజ్ సమస్య వల్ల గృహపకరణాలు పాడవుతున్నాయన్న ఫిర్యాదులు ఉన్నాయని దీనిపై దృష్టి సారించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఇసుక రీచ్ లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, మహిళలపై నేరాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. పట్టణాలలో చెత్త సేకరణ 72 శాతం గా ఉందని ఇది వంద శాతం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్నా క్యాంటీన్ల ఆహార నాణ్యత, పరిశుభ్రత మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ఆర్టీసీ బస్సుల సమయపాలన మెరుగైందని, కానీ భద్రతపై దాదాపు 40 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారని దీనికి కారణాలను తెలుసుకోవాలని ఆదేశించారు. సంబంధిత వ్యక్తులతో నేరుగా మాట్లాడాలని దీనికై ఒక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. మెరుగైన ఫలితాలు సాధిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





స్థానిక జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా తొలుత కలెక్టర్ పి. ప్రశాంతి జ్యోతి ప్రజ్వలన గావించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియామకం పొందిన కె. ఎస్ జవహర్, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసి ఎన్టీఆర్ ఫోటో ప్రదర్శననీ తిలకించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జెసి చిన్న రాముడు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియామకం పొందిన కె ఎస్ జవహర్ తదితరులు ఎన్టీఆర్ జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ఆకట్టుకుంది.

# కలెక్టరేట్ సమావేశ మందిరంలో 102 వ జయంతి వేడుకలు

## సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు విజయ శంకర సంగీత నృత్య కళాశాల లెక్చరర్ పసుమర్తి శ్రీనివాస శర్మ, ఆయన శిష్య బృందం చందన, అంజనా ఠాగూర్, డోలా స్రవంతి, బి తేజస్వి, సాయి దుర్గ, స్నేహజన, బి.దీపిక , కే. యశస్విని ప్రదర్శించిన దశావతారం కూచిపూడి నృత్య రూపకం విశేషం గా అలరించింది. అనంతరం ప్రదర్శించిన మరకతమణిమయచేల అభినయం, లోక నాయకుడు ఎన్టీఆర్ నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్ జీవిత ఛాయ చిత్ర ప్రదర్శన ( ఫోటో ఎగ్జిబిషన్)ఎన్టీఆర్ జీవిత విశేషాలతో కూడిన 80 ఫోటోలతో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన లో ఎన్టీఆర్ కుటుంబ నేపథ్యం, సినీ ప్రస్థానం, ఎన్టీఆర్ సినిమా స్టిల్స్ , రాజకీయ నేపథ్యంలో సేకరించిన ఫోటోలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఈ ఛాయ చిత్ర ప్రదర్శన ఏర్పాటు చెయ్యడం జరిగింది.

# టిడిపి ఆధ్వర్యములో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ప్రజాభూమి అమలాపురం





రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షులు గౌ.శ్రీ. అరిగెల వెంకట ముసలయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పేదల పెన్నిధి కూడు గూడు గుడ్డ సంకల్పకర్త విశ్వవిఖ్యాత స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గొల్లవిలి సెంటర్లో బుధవారం ఘనంగా నిర్వహించారు . మండల కేంద్రము వద్ద ఎన్టీ ఆర్ విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈకార్య క్రమం లో మాజీ ఎంపిమాజీ శాసనసభ్యులు బుచ్చి మహేశ్వరరావు మాజీ జడ్పి టిసి దేశంశట్టి లక్ష్మి నారాయణ మండల అధ్యక్షులు అరిగెల నానాజీ మండల కార్యదర్శి పండు వెంకటేశ్వరరావు చీకట్ల ఏసుబాబు ఉప్పలగుప్తం మండల గ్రామ కమిటీ అధ్యక్షులు. మండల బూత్ కన్వీనర్లు. కొ కన్వీనర్లు. మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఆంధ్రప్రదేశ్ హెూమ్ మంత్రి అనిత రాజీనామా చేయాలి.మానవ హక్కుల సంఘం ఉన్నట్టా ! చనిపోయినట్టా !

**న్యాయవాది జాన్ విక్టర్ ను భహిరంగంగా కొట్టిన పోలీస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..**

**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాన్ని కాపాడండి .**

**మేడా శ్రీనివాస్, డిమాండ్ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తెనాలి అమానుష ఘటనపై చంద్రబాబు తక్షణమే చర్యలు చేపట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ నేడొక ప్రకటన ద్వారా కోరారు .తెనాలి పోలీస్ జరిపిన భహిరంగ దాడిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి . అంబేద్కర్ వారసులుగా రాజకీయ ప్రయోజనాలు పొందుతున్న వారు మోనం వెనుక కారణాలు ఏమిటి ! పోలీస్ భహిరంగ దాడిలో గాయపడిన యువకులు ఆత్మ గౌరవం ఏమిటని , రాజ్యాంగం లోని ఆర్టికల్ 14,17,19,21,21(%ూ%) లు అమలు వట్టి మాటలేనా ! సామాన్యులకు భద్రత లేని ప్రజాస్వామ్యం లో నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బిక్కు బిక్కు మంటు బ్రకతుకుతున్నారు . కర్నూల్ వేదికగా పని చేస్తున్న మానవ హక్కుల సంఘం ఎందుకు ఉన్నట్టో , ఆ కార్యాలయంతో ఎవరికి మేలు జరుగుతుందో అంతు పట్టని మిలియన్ డాలర్ల ప్రశ్నగా వుందని ఆయన తీవ్ర ఆవేదన చెందారు .తెనాలి ఘటనపై మౌనం వహిస్తున్న కొన్ని దళిత, క్రిష్టియన్ ఫాస్టర్ల సంఘాలు ఆ సామాజిక వర్గాల కోసం పనిచేస్తున్నట్టుగా కాకుండా కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టీల కోసం పని చేస్తున్నట్టుగా వుందని , సంపన్న ఫాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్యో, ప్రమాదమో ఖచ్చితమైన ఆధారాలు లేకపోయినా ఉద్యమాలను ఉధృతం చేసిన కొంతమంది ప్రబుద్దులు నేడు బ ీ వి ా ర ం గ ం గా నడిరోడ్డుపై విచక్షణా రాహిత్యంగా అత్యంత పాశవికంగా లాఠిలు జులిపించిన తెనాలి 2 సి ఐ రాములు నాయక్ , 3 టౌన్ సి ఐ రమేష్ బాబు, కానిస్టేబుల్ చిరంజీవి (6068) ల చట్ట వ్యతిరేక చర్యను సరైన రీతిలో స్పందించ పోవటానికి గల బలహీనతలు , కారణాలు తెలియాలని , ఇంత ఘోరం తెనాలి నియోజకవర్గంలో జరిగినా సంబందింత శాసన సభ్యులు , పార్లమెంట్ సభ్యులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించటం పట్ల అనేక అనుమానాలు వ్యక్త మవుతున్నాయని ఆయన తెలిపారు. బహుశా అమలు కాని రాజ్యాంగం ఒక్క భారతదేశం లోనే వుందని , పోలీస్ చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించి బాధితులను గాని ముద్దాయిలను గాని కొట్టినా , గాయపరిచినా ఐ పి సి 166, 330,331,%=/ఔ% 34, 35(1860) యక్ట్ ల ప్రకారం, ఆర్టికల్ 311 అనుసరించి సుమారు 10 ఏళ్లు శిక్షలు వున్నాయి. ఇప్పటికే ఘటనలో పాల్గొన్న తెనాలి పోలీస్ లపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి . వున్న చట్టాలను అమలు చేయని ప్రభుత్వాలు ఎవరి కోసం పని చేస్తున్నాట్టో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన కోరారు .కేవలం సంపన్న ఫాస్టర్ లకు, దళిత రాజకీయ పార్టీల నేతలకు ఏదైనా సమస్య వస్తేనే ఆ సామాజిక వర్గం చిరునామాతో ఉద్యమాలు పుడుతుంటాయా ! విశాఖపట్నం లో డాక్టర్ సుధాకర్ ను అత్యంత పాశవికంగా గాయపరచి అతని మరణానికి కారణాల పైన కూడా రాజకీయ ప్రత్యారోపణలు చేసుకోవటం మినహా న్యాయ పరమైన కార్యాచరణ చేయకుండా కొంతమంది రాజకీయ స్వప్రయోజనాలు పొందారు అనటంలో ఏమాత్రం సందేహం లేదు . నిత్యం పాలకుల అకృత్యాలకు బలైతున్నది సామాన్య నిరుపేద దళితులు , క్రిష్టియన్ విశ్వాసకులే నని , తెనాలి ఘటన మన ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ మీడియాకు పెద్ద న్యూస్ కాకపోవటం ఆంధ్రుల దురదృష్టంగా బావించాలని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు .నిరంతరం 3 దశాబ్దాల పైబడి దళిత , క్రిష్టియన్ నిరుపేద బాధితుల పక్షాన అండగా ఉంటున్న "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" తెనాలిలో జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తుంది . ఈ పాశవిక ఘటనకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ హెూమ్ మంత్రి అనితమ్మ రాజీనామా చేయాలి. తెనాలి ఘటనకు పూర్తి భాద్యులైన పోలీస్ లపై సంబందిత చట్టాల ప్రకారం కేసులు కట్టి విధుల నుండి తొలగించాలి. తెనాలిలో ఇంత నీచమైన చర్య జరిగినా చోద్యం చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే, ఎంపి లు రాజీనామా లు చేయాలి . తక్షణమే మొత్తం ఘటనకు సంబందించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ లో అధికారిక ప్రకటన చేయాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు.

# ఎన్ఎంయూ గ్యారేజ్ కమిటీ ఎన్నిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం లో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ హిందూపురం గ్యారేజ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గ్యారేజ్ అధ్యక్షులుగా ఎం. రవీంద్ర, కార్యదర్శిగా జి. రాంప్రసాద్, కోశాధికారిగా ఎంసీ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జోనల్ కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి ఆధ్వరంలో నూతన గ్యారేజ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కార్యదర్శి షబ్బీర్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి .రాజారెడ్డి, హిందూపురం డిపో కమిటీ అధ్యక్షులు ఆర్. రంగనాథప్ప , డిపో కార్యదర్శి సి. వెంకటేశులు, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్, గ్యారేజ్ అనిల్ కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డిపో మేనేజర్, గ్యారేజ్ సూపర్ వైజర్, ఆర్టీసీ వైద్యులను మర్యాదపూర్వకంగా కలిసి గ్యారేజ్ కమిటీని పరిచయం చేసుకున్నారు.

## కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రూ.1.75 విరాళం

భీమవరం ప్రజాభూమి



కాళ్ళకూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర వారి ఆలయానికి శ్రీ స్వామివారి దేవస్థానం నందు జరుగు అభివృద్ధి పనులు అన్నదానం బిల్డింగ్ నిమిత్తం భీమవరం వాస్తవ్యులు డాక్టర్ రాయసం నరేష్ సుధ దంపతులు వారి కుమారులు సంజయ్, రుద్రాన్ష్ అక్షరాల 1,,25,000/-లు, హైదరాబాద్ వాస్తవ్యులు రుద్రరాజు. నిరంజన్ బాలాజీ వర్మ రమాదేవి దంపతులు అక్షరాల 50,000/బి వేల రూపాయలు శ్రీ స్వామివారి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారిఎం. అరుణ్ కుమార్ కి అందజేయడంజరిగింది. దాతలను ఈవో ఎం అరుణ కుమార్ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందించడం జరిగినది.

## కె.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఘనంగా ఎన్టీఆర్ జయంతి

ప్రజాభూమి, కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు కళాశాలలో ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ మన రాష్ట్ర చరిత్రలో తనదైన ముద్ర వేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పాలన యొక్క విశిష్టతను గురించి వివరించారు. పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు ధారావతు మల్లేష్ ఎన్టీఆర్ పరిపాలన కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యాపకులు ధారావతు మల్లేష్, అధ్యాపకేతర సిబ్బంది రత్న సిరిలో, కుమార్ రాజా పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించిన వ్యక్తి ఎన్టీఆర్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించడం కోసం మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనుడు ఎన్టీఆర్ అని స్వర్ణ వారి గూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంద్ర ప్రగడ నారాయణరావు అన్నారు. ఎన్టీఆర్ 102 జయంతిని పరిష్కరించు కొని ఆయన మాట్లాడారు.తెలుగు ప్రజల స్ఫూర్తి శిఖరం నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా వారి స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను.ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాలకే పరిమితమైన నాయకుడు కాదు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ముక్కుసూటితనం, అంకితభావం, క్రమశిక్షణ, ఆదర్శప్రాయమైన జాతీయవాదం, లక్ష్యం పట్ల నిబద్ధత, దృఢమైన ఆత్మవిశ్వాసం సమ్మిళితమైన ఎన్టీఆర్ వ్యక్తిత్వం చిరస్మరణీయమైనది. భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనది. వారి వ్యక్తిత్వ ప్రేరణతో యువతరం వికసిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాను. జీలుగుమిల్లి మండలంలోని 12 పంచాయతీలలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కామయ్యపాలెంలో ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహింప చేశారు. జీలుగుమిల్లి పంచాయతీలో, తాటి ఆకుల గూడెం పంచాయతీలో కేక్ కటింగ్ నిర్వహించేశారు.

## ఎన్టీఆర్జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేకే కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకొని,కొద్దీ సేపు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని నమ్మిన మహర్షి ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలోనే విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలి.

ప్రజాభూమి, వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలో నూతనంగా గృహాలు నిర్మించుకున్న వారికి విద్యుత్ మీటర్లు మంజూరు చేసే విషయంలో సంబంధిత అధికారులు చట్టపరిధిలో పనిచేయాల్సి ఉంటుందని పిసా కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

5వ షెడ్యూల్ ప్రాంతం కావడం వలన ఇక్కడ ఏవైనా కొత్త మీటర్లు ,కొత్త ఇళ్లకు కానీ పాత ఇళ్లకు గానీ మీటర్లు ఇచ్చేముందు తప్పనిసరిగా ఆ యొక్క గ్రామ పీసా కమిటీల తీర్మానాన్ని తీసుకొని మంజూరు చేయవలసిందిగా కోరుతూ విద్యుత్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది .అలాగే కొత్త మీటర్లు ఇవ్వాల్సి వస్తే, తప్పనిసరిగా ఆ యొక్క గ్రామాల తీర్మానం తీసుకున్న తర్వాతనే మీటర్లు మంజూరు చేయాలని కోరుచున్నామన్నారు. లేనియెడల వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. అక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైనటువంటి పీసా కమిటీల ద్వారా కేసులు పెట్టబడతాయనీ, గ్రామ పిసా కమిటీ సభ్యులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## ఘనంగా దివంగత నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



తెలుగువారి ఖ్యాతిని ప్రపంచం నలుదిశలా చాటిన మహెూన్నత వ్యక్తి టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు అని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను వాడవాడలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతిని అధికారిక కార్యక్రమంగా ప్రకటించడంతో శ్రేణులు సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. దీంతో రెట్టించిన ఉత్సాహంతో ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇదేక్రమంలో ఇటు ఏలూరులో నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జై ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాణసంచా కాల్చారు. అక్కడవున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతికాలంలోనే అధికారం చేపట్టిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం ఎందరికో ఆదర్శనీయమన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు. కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబులు మాట్లాడుతూ పేద ప్రజల కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అనే నినాదమే విజయపథ సోపానంగా మలచుకున్న ఎన్టీఆర్,,, ప్రజారంజక పాలనతో సంక్షేమ సారథిగా నిలిచారని కొనియాడారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు ఈతకోట శ్రీనివాస్, జంపా సూర్యనారాయణ, నాయుడు సోము, భీమవరపు సురేష్, జుంజు మోజెస్, నెరుసు గంగరాజు, బాడిశెట్టి శ్రీను, చోడే బాలు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ప్రజాభూమి , వేలేరుపాడు

వేలేరుపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ మాట్లాడుతూ, కేవలం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ప్రజలకు సుపరిపాలన అందించిన నాయకుడు ఒక్క ఎన్టీఆర్ అని, తమ పాలనలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టి రెండు రూపాయల కిలో బియ్యం గాని, పెన్షన్ విధానం గాని పటేల్ పట్వారి వ్యవస్థలను రద్దు చేయడంలో గాని ఇలా అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ఒక్క ఎన్టీఆర్కే దక్కుతుందని ఆయన అన్నారు. అలానే రాజకీయ రంగంలోనే కాకుండా సినీరంగంలో కూడా తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అని ఏ పాత్రలోనైనా ఆయనకు ఎవరు సాటి లేరని రాముడు కృష్ణుడు అల్లూరి సీతారామరాజు ఇలా ఏ పాత్రలోనైనా రాణించే సత్తా ఆ పాత్రకు వన్నె తెచ్చే మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. అలానే తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మహానాడు మూడు రోజుల పండగను ఘనంగా నిర్వహిస్తుందని ఈ కార్యక్రమం కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చి పండగ లాగా జరుపుకుంటున్నారని వారన్నారు. అనంతరం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేపాఖగోమ్ము సర్పంచ్ సోడే వెంకమ్మ, మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, కొమ్మన వెంకటేశ్వరరావు,కురుమేళ్ళ సుధాకర్, కట్టం రాంబాబు, కరటూరి రాధాకృష్ణ,నుపా శ్రీరాములు, పసుపులేటి లక్ష్మయ్య, కుక్కునూరు రాంబాబు, సరిహద్దుల వీర్రాజు,పుల్లారావు, పోసి, రాంబాబు, బిజెపి మండల అధ్యక్షులు ఓలేటి అనిల్, అనేకమంది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మూడు పొత్తులు నాలుగోది ఈవీఎం

### ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చండి సంవత్సరం పొడవున కాలయాపన చేశారు మండల కన్వీనర్ సందా ప్రసాద్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలల్లో తన మన బేధం లేకుండా, ఎస్ టి ఎస్ సి, బీసీ మైనార్టీలు పదంతో ముందుకెళ్లామని జీలుగుమిల్లి మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ సంద ప్రసాద్ అన్నారు. ఇటీవల కామయ్యపాలెంలో వంగవీటి మోహన్రంగా విగ్రహావిష్కరణలో స్థానిక శాసనసభ్యులు మాట్లాడిన మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన అన్నారు. విగ్రహ ఆవిష్కరణలో తన మన బేధం లేకుండా అన్ని పార్టీల నాయకులు పాలుపంచుకున్నారని, కొలుపులు సమయంలో విగ్రహావిష్కరణ బేధాప్రాయాలు ఏర్పడే తప్ప ఏ ఒక్కరిని నొప్పించడం గాని తూ లనాడడం కానీ చేయలేదని ఆయన అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ పేరు పెట్టి తూ లనాడటం సంస్కారం అనిపించుకోదని అన్నారు. విగ్రహాన్ని తీసుకొచ్చిన వారిలో పారేపల్లి ఆదినారాయణ, బొబ్బిలి వెంకటేశ్వరరావు ప్రధానంగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ గ్రామంలో సేడపురుగులు ఎవరు డాష్ నాయకులు ఎవరో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బట్టలూడదీస్తాం, తోలు తీస్తాం అంటే లా అండ్ ఆర్డర్ మీ చేతిలో తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. ముందు సూపర్ సిక్స్ లు చూడండి, కరెంట్ బిల్లులు చూడండి, పాతకాల గురించి ఆలోచించండి అని ఆయన అన్నారు. మీరు ఇష్టారాజ్యంగా మాట్లాడితే చూస్తూ కూర్చోమని హెచ్చరించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం మూడు పార్టీలు ఒక ఈవీఎం గా ఉన్నాయని అన్నారు.మా పార్టీ కార్యకర్తలు ఏమైనా తప్పు మాట్లాడితే మాతో చెప్పొచ్చు, మేము సరి చేసుకుంటాం అది రాజకీయం అని అన్నారు. మా పార్టీ పైన బురద జలితే మాత్రం సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇదే గ్రామంలో మీ తమ్ముడు చెరువులో చనిపోయినప్పుడు మేము చేసిన సఫరియాలు మెచ్చుకుంటూ ఫోన్లు గుర్తు చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే వైఎస్ఆర్ నైజం అని ఆయన అన్నారు. ఉప్పల రాంపండు, తగరం రాంబాబు, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు, రంగ విగ్రహం వద్ద, జై జగన్, జై రాజశేఖర్ రెడ్డి, జై వంగవీటి రంగా అంటూ ఆకాశాన అంటే విధంగా నినాదాలు చేశారు.

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన విశ్వవిఖ్యాత, నట సార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యాలయం సిబ్బంది మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభం అయిన ఎన్టీఆర్ ప్రయాణం ఒక మహాశక్తిగా మారిందని తెలిపారు. సినీ నటుడిగా ఉన్నప్పుడు ప్రజలు కష్టాల్లో ఉంటే జోలె పట్టి విరాళాలు సేకరించి ఎన్టీఆర్ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుకే దక్కుతుందని స్పష్టం చేశారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని నిత్య శ్వాసగా చేసుకొని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముమ్మడి చింతయ్య, ఆలూరి రమేష్, తెనాలి సురేష్, వీర్ల ప్రతాప్, ఎంపీ మహేష్ కుమార్ ఓ.ఎస్.డి రాఘవులు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి కోసం ఉద్యమం ఉధృతం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ కోసం ఉద్యమ ఉధృతం చేస్తామని అంతర్వేదిగూడెం సర్పంచ్ జోడే సత్య దుర్గాప్రసాద్ తెలిపారు. బుట్టాయగూడెంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 14వ రోజు రిలే నిరాహార దీక్షలను బుధవారం సర్పంచ్ జోడే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించే విధంగా ప్రత్యేక డీఎస్సీ నిర్వహించవలసిందేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టంపై ప్రభుత్వం వెంటనే తమ వైఖరిని తెలియజేసే విధంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలకు సంఘీభావం తెలిపిన వారిలో బి. విశ్వనాథరెడ్డి,, యు. ప్రసాదరెడ్డి, రామిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## సమస్యలన్నింటినీ సకాలంలో పరిష్కరిస్తాం

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని సకాలంలో పరిష్కరించడానికి తగిన కృషి చేస్తామని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. బుట్టాయిగూడెం మండలం పులిరామన్న గూడెం పంచాయతిలో బుధవారం ఎమ్మెల్యే బాలరాజు పర్యటించారు. ఈ సందర్భంగా రవ్వవారిగూడెంలో 'పంచాయతీ కార్యాలయం నూతన భవనానికి శంఖుస్తాపన చేశారు. అనంతరం పులిరామన్నగూడెంలో 'ఉచిత తాగునీటి ప్లాంట్' ను ప్రారంభించారు.. గ్రామస్తులతో ముచ్చటిస్తూ రోడ్లు, డ్రైనేజీలు పరిశీలించారు. గ్రామానికి అనుకొని ఉన్న వాగు ప్రవాహం తో గ్రామంలో రోడ్లు దెబ్బ తిని అధ్వాన్నంగా మారుతున్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బాలరాజు వచ్చే వర్షాకాలం నాటికి, రైటనింగ్ వాల్ నిర్మాణం చేపట్టేలా అధికారులు కు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పంచాయతీ పరిధిలో త్వరితగాతిన సిసి రోడ్లు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం రవ్వవారిగూడెం లో రూ. 32లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోతున్న పంచాయతి భవనానికి ఎమ్మెల్యే శంఖస్థాపన చేశారు.నిర్మాణానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి, పనులకు శ్రీకారం చుట్టారు. భవనం నిర్మాణం తక్కువ సమయం లో చేపట్టి ప్రజలకు తాగునీటిని అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు.పులిరామన్నగూడెం లో ఉచిత మంచినీటి ప్లాంటును ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు.

ప్రజాభూమి గండేపల్లి.



మండల కేంద్రమైన గండేపల్లి లో తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీలక సభ్యులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం , తెలుగువారి ఆత్మ గౌరవం, నట సార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుక లను గండేపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఎన్టీఆర్ అనుష విగ్రహం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి జన్మదిన వేడుక లను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 30 వ తేదీన ఏలేశ్వరం, అడ్డతీగల మండలం లలోని కొన్ని గ్రామాలకి ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ కోత..

### - వినియోగదారులు సహకరించండి :జగ్గంపేట విద్యుత్ శాఖ ఈ ఈ వీరభభద్రరావు విజ్ఞప్తి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని అడ్డతీగల మండలం లోని కొన్ని గ్రామాలాలో గల విద్యుత్ వినియోగదారులకు జగ్గంపేట విద్యుత్ శాఖ ఈ ఈ బి. వీరభద్రరావు బుధవారం విద్యుత్ కోత పై పత్రిక ప్రకటన లో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..ఈ నెల 30 తేది శుక్రవరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఉన్న క్రొత్త సోలార్ సర్వీస్కు 33 కెవి ఏవి స్విచ్ అరేంజ్ చేయుట కోరకు ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోగల నర్సీపట్నం రోడ్డు, రాజమండ్రి కాలనీ, చైతన్ నగర్, కోరి పేట, లింగంపర్తి రోడ్డు ,మార్కెట్ రోడ్, శివాలయం వరకు, దిబ్బలపాలెం, లక్కవరం కాలనీ, కాలేజీ రోడ్ మరియు షిరిడి నగర్ లో కొంత భాగం వరకు మరియు సి రాయవరం, రమణయ్యపేట, గుంటువానుపాలెం, ఈ ఎల్ పురం, కిమ్మూరు, సారంపేటపాడు, పులిగోగులపాడు జడ్డంగి అన్నవరం, లింగంపర్తి ,బద్రవరం, కే తిమ్మాపురం మరియు పేరవరం గ్రామాలా పరిధిలో ఉన్నా ఇంటి సర్వీస్లాకు, వ్యవసాయ విద్యుత్ సర్వీసులుకు ,పంచాయతీ వాటర్ వర్క్ సర్వీస్‌లకు మరియు ఏలేశ్వరం నుండి జడ్డంగి అన్నవరం వెళ్లే దారిలో ఉన్న స్టోన్ క్రషర్లు అన్నింటికీ కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించ వలసిందిగా విజ్ఞప్తి చేసారు.

## గ్రంథాలయాలు సరస్వతి నిలయయాలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయశాఖ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ ఆదేశముల తో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయం ఏలేశ్వరం నందు 28 తేది బుధవారం 31వ రోజు గురువారం వేసవి విజ్ఞాన తరగతులలో 8.గంటల నుండి.9.00 గంటలకు వరకు కథలు చదువుట కథలు వ్రాయుట 9.15 గంటల నుండి 10 గంటల వరకు 10.10 గంటలకు వరకు 10.15 గంటల నుండి 11.గం గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఏలేశ్వరం తృతీయ శ్రేణి గ్రంథాలయ పాలకుడు కవి కొండల సత్యనారాయణ బుధవారం తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి పురస్కరించు కొని ఎన్టీఆర్ వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి అధ్యాపకులు చెన్నాప్రగడ.సత్యగాంది పాఠకులు పాల్గొన్నారు. మామిడి రాము లెటర్ షెడింగ్ గురించి తెలిపారు. ఈతరగతులలోతమ జ్ఞానాన్ని పెంచు కోవాలి కోరారు. విద్యార్థిని, విద్యార్థులకుస్వీట్స్ ,పంచదమైనది మరియుపాఠకులు పాల్గొన్నారు

## సినిమా థియేటర్లలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు. థియేటర్ల ఆదాయంపై ఆరా.

ప్రజాభూమి,రామచంద్రపురం .




రామచంద్రపురం పట్టణంలో గల రాజగోపాల్ థియేటర్లో ఆర్డీవో దేవరకొండ అఖిల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా థియేటర్లో పారిశుద్ధ్యం, తినుబండారాలు, తదితర వాటిని పరిశీలించారు . అలాగే థియేటర్లో టిక్కెట్లు అమ్మకం వంటి వాటిపై కూడా ప్రేక్షకులను ఆరాదీయటంతోపాటు థియేటర్లో సిబ్బందిని సైతం ఆర తీసే రికార్డులు తనిఖీ చేశారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో రెవిన్యూ సిబ్బంది ఇంచార్జ్ తహసిల్దార్ మృత్యుంజయరావు ,సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**థియేటర్ల ఆదాయంపై ఆరా.** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో సంబంధిత శాఖలతో సినిమా రంగం అభివృద్ధిపై ఇప్పటికే కొన్ని చర్చలు చేశారు. ఇందులో ఎగ్జిబిటర్లు, పంపిణీదారులు ఒక గ్రూపుగా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతోపాటు ప్రేక్షకులు వెచ్చిస్తున్న మొత్తాలు, అందుకు అనుగుణంగా అతను పొందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి తదితర అంశాలను ఇప్పటికే చర్చించారు. థియేటర్లను సంబంధిత యజమానులు నడపటం లేదని, లీజుదారుల చేతిలోనే అత్యధికంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే లీజుదారుల నుంచి పన్ను సక్రమంగా వస్తుందా లేదా? వివిధ చిత్రాలకు ధరలు పెంచినప్పుడు ఆ మేరకు పన్ను ఆదాయం పెరిగిందా లేదా అని కూడా పన్నుల విభాగం పరిశీలన చేయాలని దిశానిర్దేశం చేశారు.టికెట్ సేల్ కీ, వచ్చే పన్నుకీ ఆదాయం ఏ మేరకు ఉందో చూడాలని నిర్ణయించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమా హాళ్లలో పారిశుధ్య పరిస్థితులను కూడా స్థానిక సంస్థల ద్వారా పర్యవేక్షించనున్నారు. ప్రేక్షకుల నుంచి ప్రభుత్వానికి తరచూ" వస్తున్న ఫిర్యాదుల్లో – సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అత్యధికంగా ఉండటం, మంచి నీళ్ల సదుపాయం కూడా సక్రమంగా లేకపోవడం. వీటిపైనా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయనున్నారు. ఈ మేరకు తూనికలు కొలతల అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్స్ తో తనిఖీలు చేయించడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందనున్నాయి. ఈ అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ లతోపాటు హోమ్ శాఖ, వాణిజ్య పన్నులు, రెవెన్యూ శాఖల మంత్రులతో త్వరలో చర్చించనున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ ఎఫెక్ట్తో సినిమా థియేటర్లో ఇకమీదట ఎప్పటికప్పుడు తనిఖీలు తరచూ జరగనున్నాయి.

## యోగా ఆచరణతో దేహ దారుఢ్యం.ఆర్డీవో దేవరకొండ అఖిల

ప్రజాభూమి,రామచంద్రపురం.



యోగాను తమ దైనందిన జీవితాల్లో భాగంగా యోగాచరణతో దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ సొంతం చేసుకోవాలని ఆర్డిఓ దేవరకొండ అఖిల తెలిపారు. బుధవారం స్థానిక కృతివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాల ఆడిటోరియం నందు యోగాంధ్ర – 2025 భాగంగా యోగ అభ్యసన కార్య క్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర కార్యక్రమాల ను 26 రోజులు 26 ఇతివృత్తాలతో అమలు చేయడం జరుగుతుంద న్నారు కోట్లమందికి యోగాను చేరువచేసేం దుకు పెద్ద ఎత్తున కృషి జరుగు తోందన్నారు ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు

శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకంచేసి సునం వన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దే శనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వ హిస్తోందన్నారు, రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గా నికి యోగాను నిర్వహిం చడం జరుగుతుందని. ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పిం చడం జరుగుతోందని తెలిపారు. యోగా ప్రయోజ నాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు యోగా భ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు చేకూరుతుంద న్నారు వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి ఆర్ రాజు ట్రైనర్ తొగర మూర్తి, పట్టణ ప్రముఖులు గాదంశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు

## ఘనంగా స్వర్గీయ అన్న ఎన్టీఆర్102 జయంతి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆదేశాలను మేరకు సోదరుడు రవి వర్మ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు. అర్పించారు.అనంతరం కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. తాటిపర్తి మాజీ జెడ్పీటీసీ మడికి ప్రసాదు మాట్లాడుతూ అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అని కొనియాడారు. మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తి హక్కు, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా, కిలో రెండు రూపాయలకే బియ్యం అందించి పేదల ఆకలి తీర్చారన్నారు. తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలనే ఎన్టీఆర్ సంకల్ప బలం గొప్పది అన్నారు. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. సమసమాజాన్ని సాధించే దిశగా తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎన్టీఆర్ బాటలో పయనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు నల్ల శ్రీనివాస్ ఏలేరునీటి సంఘం అధ్యక్షులు సోము సత్తిబాబు వరద సత్తిబాబు రాజు బొబ్బిలి దొరబాబు గుత్తులు రామకృష్ణ కోళ్ల మాధవ సత్యనారాయణ శ్రీనివాసు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు అన్నారు. మండల కేంద్రంలోని రేఖపల్లి జంక్షన్ వద్ద బుధవారం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ పుట్టిన రోజును మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి, కేక్ కట్ చేసి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆచంట శ్రీనివాసరావు, బురకా కన్నారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలలోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందని, ఆయన అధికారంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందించి, పేదరిక నిర్మూలనకు పాటుపడిన మహనీయుడు అని, పెత్తందారు వ్యవస్థకు స్వస్తి పలికి సుపరిపాలన అందించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి వాళ్ళ రంగారెడ్డి, ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మాజీ మండల అధ్యక్షులు జంగాల మల్లికార్జున రావు, మాజీ మండల అధ్యక్షుడు గొంది చంద్రయ్య, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిలు బుర్రక సారయ్య, కారం సిరమయ్య, మామిడి రాజు, ముత్యాల సిద్దు, బొర్రా ఆది, వడ్డాణపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రికి, త్రివిధ దళాలకు మద్దతుగా ర్యాలీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మనదేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్న మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, అహర్నిశలు పహారా కాస్తున్న త్రివిధ దళాలకు మద్దతుగా, బుధవారం ఎన్ డి ఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో రేఖపల్లి గ్రామం వద్ద జాతీయ జండాలను చేతబూని, జై జవాన్, జై కిసాన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్వమత సమ్మేళనం మన భారతదేశం, అన్ని మతస్తులవారు మన భారతదేశంలో సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్నాం, అటువంటి భారతదేశంలో మతోన్మాదులు పాకిస్తానీ ఉగ్రవాదులు పహాల్గాంలో అమాయక పర్యాటకులపై దాడిచేసి 27 మందిని పొట్టనపెట్టుకున్నారు. దీనికి ప్రతీకగా మన ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ ను ప్రవేశ పెట్టారనీ అన్నారు. ఈ ఆపరేషన్ సింధూర్ దాడిలో పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై దాడిచేసి మట్టుపెట్టారు. మనాదేశం కోసం పాటుపడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, త్రివిధ దళాలకు మద్దతుగా ఈ ర్యాలీ చేయటం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎంపిటిసి వాళ్ల వేంకటేశ్వర రెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, బురకా కన్నారావు, జంగాల మల్లికార్జునరావు, గొంది చంద్రయ్య, బీరపు సూర్య ప్రకాశరావు, సిద్దు, ఆది, ఐ వి వి ప్రసాద్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగ దినోత్సవం

### ఉప్పాడ సెంటర్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా ఉప్పాడ సెంటర్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్రావు విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది భారతీయ దేశ సంపాద, ప్రపంచ దేశాలకు మనం యోగిని అందిస్తున్నామని దీని ద్వారా ఎటువంటి రోగాలైన ఒత్తిడిదైనా దూరం చేయవచ్చును అందుకే యోగాన్ని ప్రతి ఒక్కరు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కనకరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన యోగేంద్రం అనేది ఒక ఉద్యమమని దీనిని ప్రతి ఒక్కరు పాటించి తీరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ కమినర్ ఎన్.కనకరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి విజయకుమారి, జనసేన నాయకుల చెల్లుబోయిన సతీష్, ఈస్టర్న్ గోదావరి డెల్టా ఛైర్మన్ మురాలశెట్టి సునీల్, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్ పర్సన్ బాబి, యోగా గురువు వనం సత్య ప్రియ,వనం వీరబాబు,డా వరలక్ష్మి, ఎ.వి.కమల,జనసేన వీర మహిళ తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లారీ యూనియన్ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రవాణా యంత్రంగానికి 70 శాతం గ్రీన్ టాక్స్ తగ్గించినందుకు అభిమానాన్ని అభిషేకం ద్వారా తెలుపుతున్న లారీ యూనియన్ ఓనర్స్ డ్రైవర్స్ అండ్ యూనియన్ సభ్యులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరేడ్డి శ్రీనివాస్రావు విచ్చేశారు. పిఠాపురం డ్రైవర్స్ కాలనీ లారీ యూనియన్ ఆఫీస్ నుంచి ర్యాలీగా ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో లారీ యూనియన్ ఓనర్స్ ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జై జైలు పలుకుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా లారీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ లారీ డ్రైవర్ అండ్ ఓనర్స్ కష్టాలను గుర్తించిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ఒక పవన్ కళ్యాణ్ అని ఇలాంటి నాయకుడు మా పిఠాపురం శాసనసభ్యులు కావడం మా అదృష్టం అన్నీ అన్నారుఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తో ఒక లారీ డ్రైవర్ మాట్లాడినప్పుడు విజయవాడ హైదరాబాద్ వెళ్తే టోల్ టాక్స్ 6000 నుండి 8000 వరకు ఖర్చవుతుంది అని దానిపై స్పందించిన ఎన్డిఏ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సముచితంగా ఆలోచించి డ్రైవర్ల కష్టాన్ని గుర్తించి టాక్స్ తగ్గించడం జరిగిందని దీని ద్వారా ఎంతో మంది లబ్ధి పొందుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## ఏలేశ్వరంలో ఘనంగా అంతర్జాతీయ ఋతు క్రమం ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవం

### అవగాహన ర్యాలీ- డాక్టర్ సౌభాగ్య సరోజ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ఏలేశ్వరం యూపీహెచ్ సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఋతు క్రమ ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కృష్ణాలయం వీధి ప్రధాన వైద్యురాలు డాక్టర్ ఎం సౌభాగ్య సరోజ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హెల్త్ సూపర్వైజర్ లతో ర్యాలీని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌభాగ్య సరోజ మాటలాడుతూ ఆడ పిల్లలు పిరియడ్స్ వచ్చే సమయంలో వ్యక్తిగత ఆరోగ్యం తో పాటు పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. అలాగే న్యూట్రిషన్ ఫుడ్ ఆడబిడ్డలకు తల్లిదండ్రులు ఏర్పాటు చేయాలని వాటిని తీసుకోవడం ద్వారా కిషోర్ బాలికలకు మంచి ఆరోగ్యం సమకూర్తుందని వారి పట్ల తల్లిదండ్రులు శ్రద్ధాసక్తులు వహించాలన్నారు. అంతేకాక కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు వారికి ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలన్నారు. పీరియడ్స్ ( రుతుక్రమం ) మీద ఉన్న అపోహలు కొరకు వాస్తవాలు తెలుసుకొని వాటిని ఏ విధంగా పాటించాలో డాక్టర్ సౌభాగ్య సరోజ కిషోర్ బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్వైజర్ ఎస్ విజయ లక్ష్మి ఏ ఎన్ ఎం లు ఆశా లు పాల్గొన్నారు

# ఆనంద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాభూమి,కాజులూరు.



కాజులూరు మండల పరిధిలో గల పలు గ్రామాల్లో ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడి సతమతమవుతున్న మహిళలకు ఆనంద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ జరిగింది. ఈమేరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో పలువురు మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొమ్ము ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితుల్లో మెరుగు కానరాగ కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితుల్లో కొనసాగుతున్న బలహీన వర్గాల మహిళలకు ఆర్థికంగా బలపడడానికి ఉచితంగా కుట్టు మిషన్లదచవరా శిక్షణ ఇచ్చి తమవంతు సహకారంతో ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు విద్య పరికరాలను పంపిణీ చేస్తూ విద్యార్థులను సైతం ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు .పలు గ్రామాల్లో సకాలంలో సరైన త్రాగునీరు లేని చోట్ల ఇబ్బంది పడుతున్న వారికి ఉచితంగా భోర్ వెల్ వేసి త్రాగునీటిని అందిస్తున్నామని , అంతేకాకుండా వృద్ధాప్యంలో ఎటువంటి ఆసరాలేని వృద్ధులకు ఆర్థికంగాను సామాజికంగానూ అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తున్న మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫస్ట్ సెమిస్టరు లో సత్తా చాటిన లయన్ జివి రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు

ప్రజాభూమి,రామచంద్రపురం.




బుధవారం ప్రకటించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో రామచంద్రపురం పట్టణం లయన్ జి. వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించి మరోసారి సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో తమ బి. ఎస్. సి, బి, కామ్ విద్యార్థులు అత్యధికమంది 8.5 నుంచి 9.5 మధ్యలో గ్రేడ్ పాయింట్స్ సాధించడం సంతోషదాయకమన్నారు. ప్రతి సెమిస్టర్ లో క్రమం తప్పకుండా తమ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ టాపర్స్ గా నిలుస్తున్నట్లు గుర్తు చేశారు. అనంతరం మోడరన్ కాలేజీ అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాల సాధనకు మెరుగైన అకాడమిక్ ప్లానింగ్ తో బోధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎన్.ఎస్.ఎస్.యూనిట్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ విద్యార్థులు చురుగ్గా పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ అధినేత జి. వి. రావు, ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు,డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, డిగ్రీ సిబ్బంది ఈసందర్బంగా అభినందించారు.

# సొంత గూటికి చేరిన కాజులూరు వైసీపీ నాయకులు

## మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి తీర్థం.



ప్రజాభూమి,కాజులూరు .

తెలుగుదేశం పార్టీ మహానాడు వేదిక సాక్షిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలంలోని పలువురు వైసిపి పార్టీకి చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు దీంతో వీరంతా గతంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్సీపీలోకి వెళ్ళగా మళ్లీ తమ సొంత గూటికి చేరుకున్నారు . బంధనపూడి గ్రామ మాజీ సర్పంచ్ జక్కన సూర్య కుమారి భర్త రాజేష్ ,గొల్లపాలెం మాజీ సర్పంచ్ వద్దే సత్యవతి భర్త కొండబాబు, యువ నాయకులు తలాటం సత్తిరాజులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వీరికి పార్టీ కండువా మెడలో వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర రథసారథి, రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గ్రహించామన్నారు. అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గ అభివృద్ధికి ఒకపక్క ప్రభుత్వ పరంగాను, మరోపక్క వ్యక్తిగతంగానూ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఇకనుంచి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మంత్రి సుభాష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అందర్నీ కలుపుకొని కష్టపడి పనిచేస్తామని అన్నారు. తెలుగుదేశం కుటుంబంలో చేరిన రాజేష్, కొండబాబు, సత్తి రాజులను మంత్రి సుభాష్ తో పాటు, ఆయా మండల అధ్యక్ష, కార్యదర్శిలు, పార్టీ కార్యకర్తలు ఈసంధర్బంగా అభినందనలు తెలియజేసారు.

# అమలాపురంలో అన్నా క్యాంటీన్ పై బి జె పి నాయకుడు ఫిర్యాదు

ప్రజాభూమి అమలాపురం

అమలాపురం లో అన్నా క్యాంటిన్ నిర్వహణ సరిగా లేదని బిజెపి కి చెందిన నాయకుడు వీరబాబు కమిషనర్ కు ఫిర్యాదు చేసాడు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేఅన్నాక్యాంటిన్ సందర్శించిన బిజెపి బిల్డింగ్ వర్కర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకులవీరబాబు అక్కడ వంటలను పరిశీలించాడు అన్నాక్యాంటిన్ లో కార్మికుల తో కలసి5రూ.బోజనం తిన్నారు.క్యాంటీన్ లో రోజుమధ్యాహ్నం 400మందికి బోజనాలను అందు బాటులో ఉంచుతారు. మద్యాహ్నం 1గంట సమయంలో 300మందికి కార్మికుల కు టోకెన్లు ఇవ్వడం జరిగింది .ఇంకా అందుబాటులో 100మందికి టోకెన్లు ఇవ్వవలసిఉన్నాయి.మెనులో పెరుగు వడ్డించాలికానీ నీళ్ల ల్లా ఉన్న మజ్జిగ వడ్డించారు. అడిగితే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు.అదికారులు పర్యవేక్షణ లేదని స్పష్టం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశించిన ఫలితాన్ని నీరు కార్చినట్లవుతుందని రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకులవీరబాబు విమర్శించారు.అమలాపురం మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేని కారణంగా వాట్సప్ ద్వారా ఉన్నతాధి కారులకు తెలియజేయుడం జరిగిందని వీరబాబు మీడియాకు తెలిపారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాభూమి,కాజులూరు.



ఈనెల 30 వి తేది శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గం"ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉదయ భాస్కర్ ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన ద్వారా విషయాన్ని తెలిపారు . కాజులూరు సబ్ స్టేషన్ లో గ్రామాలైన,కాజులూరు , ,ఐతపూడి ,తిప్పరాజుపాలెం ఒంటితాడి ,పల్లిపాలెం, శీల ,గ్రామాలు ,ఇండస్ట్రీలు ,ఆక్వా ఏరియాలకు ట్రీ ట్రిమ్మింగ్ భాగంగా సప్లై నిలిపివేస్తారని కాబట్టి విద్యుత్ వినియోగదారులు సహకరిచాలని ఏఇ తెలియజేసినారు.

# తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞశాలి స్వర్గీయ ఎన్టీఆర్

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



తెలుగు జాతికి దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ ఎన్టీఆర్ అని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు. సమాజంలో ఎన్నో సామాజిక మార్పు లకు నాంది పలక డంతో పాటు వైవిధ్యమైన పాత్రలలో నటించి తెలుగు సినీ రంగంలో కీర్తి పతాకాన్ని ఆవిష్కరించారన్నారు. స్త్రీలకు ఆస్తి హక్కు కిలో రెండురూపాయలు బియ్యం సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి విప్లవాత్మక సంస్కరణలుతో తెలుగు వారి హృదయాల లో సిరస్మరణీయుడుగా నిలిచిపోయారన్నారు. 1968లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం అందుకున్నా రు.1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు కళాప్ర పూర్ణ స్వీకరించారన్నారు.. ఎన్టీఆర్ జీవితం తెలుగు ప్రజలకు ఒక స్ఫూర్తిని ఆయన సినీ, రాజకీయ రంగాలలో సాధించిన విజయాలు, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలుగు చరిత్రలో శాశ్వతంగా నిలిచాయన్నారు డిఆర్ఓ రాజకుమారి మాట్లా డుతూ ఎన్టీఆర్ తెలుగు, తమిళం, హిందీ భాష 6లో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారన్నారు సినీ కళామ తల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకుని రాజ కీయ పార్టీని స్థాపించి మూడు విడతలుగా ఆవి భక్త రాష్ట్ర ముఖ్యమం త్రిగా పని చేశారన్నారు. 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపా లనా పగ్గాలు చేపట్టి, ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం పొందారన్నారు. ఎన్టీఆర్ ఎందరో ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితాలను ప్రసాదించా రన్నారు. 33 ఏళ్ల వెండి తెర జీవిత%శీ%లోను, 13 ఏళ్ల రాజకీయ నాయ కుడిగా వెలిగిన చిరస్మ రణీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ 1996 జనవరి 18 న 78 సంవ త్సరాల వయసులో గుండెపోటుతో మర ణించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు ఏవో కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులంతా సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంచేయాలి

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యుల ముమ్మి డివరం కాట్రేనికోన మండలాలలో పర్యటన విజయవంతం గావించేం దుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు అధికారుల సమన్వయంతో పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వ హించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై విధులు బాధ్యతలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఉపాధి హామీ వేతన కూలీలకు సంబం ధించిన సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ ఇతివృ త్తంగా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో పింఛన్లు పంపిణీ, ప్రజా వేదిక వద్ద పి4 బంగారు కుటుంబాల ను మార్గ దర్శకులకు దత్తత నిచ్చే కార్యక్రమం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పూడిక తీత పనులను పరిశీలిస్తారన్నారు తదు పరి ప్రజా వేదిక ప్రసంగ కార్యక్రమం, చివరిగా పార్టీ ప్రతినిధుల తో సమావేశాలు ఉంటా యన్నారు. విధులు నిర్వర్తించే అధికారులకు లొకేషన్ మ్యాప్ లను షేర్ చేయడం జరుగు తుందని ముఖ్యమంత్రి వారి పర్యటన ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. గత సంవ త్సరం ఆగస్టు నెలలో వానపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి వర్యులు పర్యటనలో ఉత్పన్నమైన సమన్వయ లోపాలు పునరావృతం కాకుండా అధికారులు మరింత సమర్థవంతంగా వ్యవహ రించి పర్యటన విజయ వంతం చేయాలన్నారు. డి ఆర్ డి ఏ పిడి, ప్రజా వేదిక వద్ద క్రౌడ్ మేనేజ్మెం ట్, డి ఎల్ డి వో చెయ్యేరు గ్రామంలో బంగారు కుటుంబాలకు ఆర్థిక స్థితి మంతులైన మార్గదర్శకులను ఎంపిక చేసి దత్తతను తీసుకునేం దుకు వివరాలను సీఎం అధికారులకు అందించ డంతోపాటుగా ఇరు వర్గాల వారు ప్రజా వేదిక వద్దకు హాజరయ్యే విధం గా చర్యలు గైకొనాలన్నా రు వాహనాల పార్కింగ్ కొరకు బాధ్యతలను అధికారులకు అప్పగిం చారు. ప్రజా వేదిక వద్ద పిజిఆర్ఎస్ వేదిక డి ఎల్ డి ఓ ఏర్పాటు చేయాలని అదేవిధంగా అంబులె న్సులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులు ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద రామచంద్రపురం ఆర్డీవో వారు ఇన్చార్జిగా ఉం టారని తెలిపారు. బారికేడింగు ఆర్ అండ్ బి అప్రోచ్ రోడ్లు నేల చదు ను ఏర్పాట్లు పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ విభా గం, బయో టాయిలెట్లు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి పారిశుద్ధ్య ఏర్పాట్లు మూడు చోట్ల చేప ట్టాలన్నారు. నిరంతరా యంగా మూడు చోట్ల విద్యుత్ సరఫరా చేయా లని అదేవిధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేసుకోవాలని ట్రాన్స్కో అధికారులు ఆదేశించారు. ఆర్డిఓ అమలాపురం ఎడిషనల్ ఎస్పీ, కాన్వా య్ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. డి ఐ పి ఆర్ ఓ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సౌకర్యార్థం బస్సు సౌకర్యం రవాణా శాఖ అధికారుల సమన్వ యంతో కల్పించాలన్నా రు. జిల్లా రెవెన్యూ అధి కారి విధులు కేటాయించి న ఉద్యోగులకు, పాత్రికే యులకు పర్యటన పాసు లు ఏర్పాటు చేయాలన్నా రు జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారులు త్రాగునీటి ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు అగ్నిమాపక విపత్తుల స్పందన సిబ్బంది అగ్ని మాపక వాహనా లను ఏర్పాటు చేయాలన్నారు సిపిఓ ముఖ్య అతిథుల కు ప్రసంగ సందేశం ప్రతు లను రూపకల్పన చేయా లన్నారు. జిల్లా సహకార అధికారి లైజన్ అధికారి గా వ్యవహ రించాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా 5 వేల మంది రైతులతో వివిధ మండల కేంద్రాలలో సుమారు 200 మంది రైతులతోఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు రైతులతో సామూహిక యోగా కార్యక్రమం ఉంటుందన్నారు అదేవిధంగా జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటన ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధి కారుల సమన్వయం అత్యంత ముఖ్యమని ఆ దిశగా అధికారులంతా ఏ టువంటి సమన్వయ లోపాలకు తావులేకుండా సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ రాజకుమారి, జిల్లాస్థాయి అధి కారులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత దృష్ట్యా నిబంధనలు కఠినంగా పాటించాలి: నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం





రహదారి భద్రత దృష్ట్యా నిబంధనలు కఠినంగా పాటించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు . బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ అధ్యక్షతన రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదా రుల భద్రతే ప్రజాజీవితాలకు రక్షణగా నిలుస్తుందన్నారు రోడ్డు భద్రతా నిబంధనలు మరింత కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు నిబంధనలు ఉల్లంఘనలు మూలంగా అధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రా ణాలు కోల్పోవడం బాధా కరమన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ ధరించే లా చూడాలని అధికారు లను ఆదేశించారు. జొన్నాడ – రావులపాలెం తదితర పెద్ద వంతెనల మీద సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,216 జాతీయ రహదారి వెంబడి ఉన్న పెట్రోల్ బంకుల వద్ద ప్రవేశ బయటకు వీళ్ళే మార్గాల వద్ద ప్రమాదాల నివా రణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 16బ్లాక్ స్పాట్లనుగుర్తించి సదుపాయాలను మెరు గుపరచడం, రోడ్డు భద్ర తా చర్యలను సమన్వ యంచేయడం. రవాణా, పోలీసు వైద్యశాఖ అధికారులు సమన్వయంతో ప్రమా దాలు నివారణకు పకడ్బందీగా చర్యలను చేపట్టాలన్నారు గత సమావేశపు మినిట్స్ పైన, తీసుకున్న చర్యలను గత నెలలో సంభవించిన ప్రమాదాల డేటాపై విశ్లేషించి సమీక్షిం చారు. ప్రమాదాలు జరిగినప్పుడు వాహన లోపాలా, రోడ్డు నిర్మాణ లోపమా మానవ తప్పి దాల వంటి అంశాలను క్షుణ్ణంగా విశ్లేషించాల న్నారు. తదనుగుణంగా నివారణ చర్యలను సమన్వయం తో సమి ష్టిగా బలోపేతం చేయాల న్నారు. జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అక్టోబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. స్థానిక పట్టణంలో వివిధ జంక్షనల అభివృద్ధికి ప్రతి పాదనలను అమ్ముడ విభాగానికి సమర్పిం చాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు, డిఆర్ఓ రాజకుమారి జాతీయ రహదారులు విభాగం పథక సంచాలకులు సురేంద్ర ఏఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి. ఎస్ ఇ. బి రాము, ఆర్టీవో డి శ్రీనివా సరావు జిల్లాస్థా అధికా రులు తదితరులు పాల్గొ న్నారు

# యోగాతో శారీరక మానసిక రుగ్మతల దూరం అవుతాయి

## శారీరక ఉల్లాసంతో మనశ్శాంతిగా నిద్ర వస్తుంది వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



యోగాతో మానసిక ప్రశాంతత సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. బుధవారం యూనివర్సిటీ సెమినార్ హాల్లో యోగాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రాణాయామం ఆసనాలు, ప్రయోజనాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ ప్రాణాయామం చేయడం వల్ల మన శరీరంలోని నరాలు శుద్ధి అవుతాయని, ఇలా శుద్ధి అవ్వడం వల్ల మన శరీరంలోని ఎనర్జీ ఫ్లో బాలన్స్ అవుతుందని, దీంతో శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుత రోజుల్లో అందరూ బిజీ లైఫ్ గడుపుతున్నారని, దీని వల్ల అందరిలో ఒత్తిడి పెరిగి ఏకాగ్రత జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, ప్రాణాయామం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరగడమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా పెరుగుతుందన్నారు. మన మనస్సే మనం రోజు మొత్తం ఏం చేయాలి ఎలా ఉండాలి అని నిర్దేశిస్తుందని, కాబట్టి మనస్సు ప్రశాంతంగా ఉండాలంటే మనం మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, ప్రాణాయామం చేయడం వల్ల శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ పెరుగుతాయి కాబట్టి మన మెదడులోని నరాల్లో ప్రశాంతత కలుగుతుందని, ప్రాణాయామం మన శరీరంలో రక్త ప్రసరణను పెంచుతుందని తెలియజేశారు. విశ్వవిద్యాలయంలోని సిబ్బంది అంత రోజు యోగా ప్రాణాయామం చేయడం ద్వారా పని ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా జీవన విధానంలో మార్పు వస్తుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి యోగా యొక్క ప్రయోజనాలు తెలియజేయడమే లక్ష్యంగా యోగాంధ్ర ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని అన్నారు. విశ్వవిద్యాలయంతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలు యోగాంధ్ర ప్రోగ్రాం లో భాగస్వామ్యమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలియజేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో యోగాంధ్ర ప్రోగ్రాంను చక్కగా నిర్వహిస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాన్ని అభినందించారు. తరువాత యోగా గురువు ఎన్ శివశంకర్ ప్రాణాయామం ఆసనాలను ప్రాక్టీస్ చేయించారు. ఆఫీసుల్లో ఎక్కువసేపు కూర్చొని పనిచేసే వారికి కలిగే ఇబ్బందులు వాటిని అధిగమించే యోగ పరిష్కారాలు సూచించారు. శరీరంలోని రక్త ప్రసరణ, శ్వాస, సెల్స్, మెదడు వంటివి సక్రమంగా పనిచేయడానికి యోగాసనాలు ద్వారా ప్రాక్టీస్ చేయించారు. పెరాల్సిస్ వంటి సమస్యలు రావడానికి గల కారణాలు యోగా ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి


## వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఇటీవల పోరుమామిళ్ల మండలం చెన్నారెడ్డిపేట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొండ గారిపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి వెంకటరెడ్డి దుర్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకొని బుధవారం మాజీ ప్రభుత్వం సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి వారి ఇంటికి పోయి వారి భార్యను కుమారుడు నరేంద్ర రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యంగ ఉండాలని. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. వెంకటరెడ్డి ఎప్పుడు చిరునవ్వుతో అందరిని మంచిగా పలకరించే వ్యక్తి అని ఇలా హఠాత్తుగా ప్రమాదానికి గురి కావడం మరణించడం. చాలా బాధాకరమైనది అని నాగార్జున రెడ్డి అన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మహానాడుకు పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో కడపలో జరిగే పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి రెండవ రోజు బుధవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు కడపలో జరుగుతున్న పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి లక్షలాది మంది జనాలు తరలి వస్తున్నారన్నారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై మహానాడు వేదికగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. 23,000 మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మా ణం, విధివిధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్తు కార్య చరణ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సీనియర్ నాయకులు దిశా నిర్దేశాలు ఇచ్చారన్నారు. ఈ పండుగ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎన్నారై సాధికార సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై మహిళలకు అవగాహన

ప్రజాభూమి, పులివెందుల



అంతర్జాతీయ మహిళ ఆరోగ్య దినోత్సవం సంద ర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రము నగిరిగుట్ట పరిధిలోని సచివాలయం లో డిప్యూటీ డెమో రమణమ్మ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మహిళలు తమ జీవితాంతం ఎదుర్కొనే ప్రత్యేకమైన ఆరోగ్య సవాళ్లను హై లైట్ చేయడానికి జాతీయ మహిళ ఆరోగ్య దినోత్సవం ఒక ప్రపంచ వేదికగా పనిచేస్తుంది అన్నారు. మహిళల ఆరోగ్యం, హక్కులు, గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రపంచవ్యాప్త పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. పునరుత్పత్తి సంరక్షణ, మానసిక ఆరోగ్యం క్యాన్సర్ నివారణ, హృదయ సంబంధ ఆరోగ్యం వంటి కీలక రంగాలపై దృష్టి సారించడం ద్వారా, తల్లి నవజాత శిశు వుల ఆరోగ్యంపై దృష్టి సారించి నివారించ తగిన మరణాలను అంతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఇందులో భాగంగా రుతుక్రమ పరిశుభ్రత గురించి మహిళలకు తెలియజేశారు. పీరియడ్స్ అనేవి సాధారణ శారీరక ప్రక్రియ, ఆడవారికి సాధారణం గా 10-14 సంవత్సరాలు మొదలై45-49 సంవత్స రాల లో ఆగిపోతుంది అని తెలిపారు. పీరియడ్స్ టైం లో వారు నచ్చిన పని చేయవచ్చు, వారిని దగ్గరకు తీసుకుని మానసిక దృఢత్వం పెంపొందిం చాలి అని తెలిపారు. కాలేజీకి వెళ్లేలా అక్కడ అందుబాటులో ఉండే శానిటరీ నాప్కిన్స్, ఐ ఎఫ్ ఏ మాత్రలు తీసుకునే విధంగా ప్రోత్సహించాలి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తే జీవితం ఆనందం అవుతుంది మన సొంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహ, ఆరోగ్య కార్యకర్తలు చిన్నమ్మ, సంపూర్ణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి 9819 రైతులు ఎంపిక


ప్రజా భూమి ముద్దనూరు



అన్నదాత సుఖీభవ పథకానికి 98 19 రైతులను ఎంపిక చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన రైతుల భూ వివరాలను అన్నదాత సుఖీ భవ పోర్టల్ లో నమోదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో మొత్తం 10046 మంది రైతులకు గాను 9819 మంది రైతులను అర్హులుగా గుర్తించినట్లు అలాగే 87 మంది రైతుల వివరాలు సక్రమంగా లేనందువల్ల తహశీల్దార్ లాగిన్ కు వేరిఫికేషన్ కొరకు పంపడం జరిగింది. అలాగే 138 మంది రైతుల వివరాలను పరిశీలించి వారిని వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగింది అని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీ భవ పథకం నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. క్షేత్ర స్థాయిలో తమ సిబ్బంది అర్హులైన ప్రతి రైతును గుర్తించి పథకం లబ్ధి పొందేలా పని చేస్తున్నారని తెలిపారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని పెనికెలపాడు 1 సచివాలయాన్ని బుధవారం ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కార్యదర్శి సౌభాగ్య లక్ష్మి నీ సచివాలయ సిబ్బంది, నిర్ణీత సమయానికి హాజరు అవుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్ పరిశీలించారు. అలాగే సచివాలయ సిబ్బందితో సచివాలయానికి వచ్చిన ప్రజలకు నిర్ణీత సమయంలో సరైన పద్ధతిలో సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని పలు సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

## వీరబ్రహ్మేంద్ర పార్క్ నందు యోగ ట్రైన్ లకి ట్రైనింగ్ యోగ పై అవగాహన

ప్రజాభూమి బ్రహ్మంగారిమఠం



మండల కేంద్రంలో గల స్థానిక వీరబ్రహ్మేంద్ర పార్క్ నందు ఉన్నటువంటి ధ్యాన మందిరంలో 11 అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందికి యోగా మాస్టర్ ట్రైనర్ పత్తి సురేష్ ఆయుష్ డాక్టర్ అల్లా మహేష్ మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి మల్లికార్జునరావు, ఇన్చార్జి విస్తరణ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో ట్రైనర్స్ కి యోగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు యోగాసనాలపై అవగాహన కల్పించడం జరిగింది. సచివాలయ సిబ్బంది వారి సచివాలయ పరిధిలో గ్రామాల్లో యోగాంధ్రలో భాగంగా యోగ పై అవగాహన కల్పించడం జరుగుతుంది ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు యోగ పై అవగాహన కొరకు ప్రతి ఒక్కరూ గ్రామాలలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాము ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ,మెడికల్ సిబ్బంది, హౌసింగ్ డిపార్ట్మెంట్, ఎస్ హెచ్ జి సభ్యులు, ఉపాధి హామీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## పేదలకు భూములు పంచాలి: సీపీఐ

### బొప్పాపురం, చెన్నారెడ్డిపేట , పుల్లివీడు దళితులకు ఇవ్వాలి సిపిఐ డిమాండ్

ప్రజా భూమి పోరుమామిళ్ళ :





బడుగు బలహీన వర్గాలు, అణగారి న కులాలకు చెందిన పేదలకు ప్రభు త్వ బంజరు భూములను తక్షణమే పంపిణీ చేయాలని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, సిపిఐమండల కార్యదర్శి రవికుమార్, డిమాండ్ చేశారు. కడపజిల్లా చెన్నా రెడ్డి పేట గ్రామసమీపంలో కొండప్రాంతంలో భూములు లేని పేదలు కంప కొట్టి పట్టాల కోసం తహశీల్దార్ కార్యాల యం చుట్టూ తిరుగుతుంటే అధికారులు పట్టించుకోక పోవడంతో అగ్రకులానికి చెందిన వ్యక్తి జేసిబి పెట్టి ఆక్రమించు కుంటున్న భూమిని సీపీఐ బృదం ఆభూము ల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయం అన్న రీతిలో బొప్పాపురం, చెన్నారెడ్డిపేట, పుల్లి వీడు దళితులు చదునుచేసుకున్న భూమిని చెన్నారెడ్డిపేట గ్రామానికి చెందిన వ్యక్తి వారి అను చరులు అయిన భూబకాసురులు దళితులపైన దౌర్జన్యం చేసి వారు చదును చెసిన భూము లను ఆక్ర మించి భయభ్రాం తులకు గురిచేస్తు న్నారని మండిపడ్డారు. ఇదిసరైన పద్ధతి కాదన్నారు. 30 సంవత్సరాల నుండి ఒక్క ఎకరా ప్రభుత్వ బంజరు భూమి నోచుకోలేని పుల్లివీడు పంచాయతీ లోని బొప్పాపురం ,చెన్నారెడ్డిపేట, పుల్లేడు దళితులకు బంజర భూమి కేటాయించాలన్నారు. బొప్పాపురం పొలం సర్వేనెంబర్ 181లో ప్రభుత్వ బంజర భూమి ఉన్నదిఅని తెలుసుకొని, ఆ భూమికూడా మాకు దక్కదన్న ఆలోచన తో ప్రభుత్వభూమిలోకి వెళ్లి కంప చెట్లు తొలగించుకొని, మా బిడ్డలకు ఆసరా ఉంటుందని భూమిలోకి వెళ్లిన మరుక్షణమే ధనవంతులైన భూ బకాసురులు, కొంతమంది,ఆ భూమిమాకేకావాలి, దళితులకు మీకు భూమి కావాలా అని ఆగమేఘాల మీద రెండు జెసిబిలు తీసుకొని వచ్చి చదును చేయడం ఎంతవరకు సబబు అని వారన్నారు. రెవెన్యూ అధికా రులకు అప్లికేషను పెట్టుకొని సంవత్సర కాలం అయినప్పటికీ మాకు బంజరభూమి చూపించండి మహాప్రభు అని తిరిగి ,తిరిగి విసిగి వేసారి చివరకు తెలుగు గంగ కాలువపై భాగంలో ప్రభుత్వ బంజరు భూమి ఉన్నది ఆ భూమి అయినా మాబిడ్డలకు దక్కు తుందని దళితులకు వెళితే అక్కడ కూడా దళితులు రాకూడదు అన్న రీతిలో వారు మాట్లాడటం తీరు చాలాసిగ్గు చేటన్నారు. బొప్పాపురం పొలంసర్వే నెంబర్ 181 లో దళితులకు భూమి తగ్గేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు తెలియజేసి పేదవాడికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని వారు తెలిపారు ఈకార్య క్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, చెన్నయ్య, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- మహానాడు విజయానికి గండి క్షేత్రంలో ప్రత్యేక పూజలు
- రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్
- జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఆ పార్టీ నాయకులు బుధవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్, కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని జయరామి రెడ్డి స్వగృహం లో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకు ఇంచార్జ్ సిరివెరి దొన్ను దొర, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మొగిలి కల్లయ్య , పోలవరం మహిళ ఎస్టీ నాయకురాలు కోవాసు జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, పల్ల సాగర్ రెడ్డి తదితరులు కలిసి నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు గండిక్షేత్రం కు చేరుకుని కడప గడపలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలని శ్రీ వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులుగా మహానాడు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. అనంతరం మహానాడు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చౌదరి, చంద్రశేఖర్, కృష్ణా నాయక్, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్య రెడ్డి, నంభూరి సుదర్శన్, కమటం హరికుమార్ రెడ్డి, అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలను రెచ్చగొడితే దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ: టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



ప్రశాంతంగా ఉన్న పులివెందులను డిస్టర్బ్ చేసినా, టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టిన దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ తప్పదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బిటెక్ రవి) హెచ్చరించారు. మహానాడు సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాలు, తోరణాలు వైకాపా నాయకులు తొలగిం చడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వైకాపా నాయకులు దాదాపు 12 దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను గతంలో ఏర్పాటు చేశారని అయితే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు సందర్భంగా పక్క జిల్లాల నుంచి వచ్చే కార్యకర్తల కు దారి చూపేందుకు వైయస్సార్ విగ్రహాల వద్ద జెండాలు తోరణాలు ఏర్పాటు చేశాం కానీ, రాజశే ఖర్ రెడ్డి విగ్రహానికి ఏర్పాటు చేయలేదన్నారు. తాము ఏర్పాటు చేసిన జెండాలు తోరణాలను కొందరు వాటిని తొలగించి కాళ్ళ కింద వేసి తొక్కి అవమానపరచడం దారుణం అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే మీకంటే మాకు ఎంతో గౌరవం అన్నారు. వైఎస్ కుటుంబంపై అభిమానం ఉన్న వైకాపా నాయకులు రాజశేఖరరెడ్డి తమ్ముడు వైయస్ వివేకానంద రెడ్డిని చంపి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని చొక్కా పట్టుకొని నిలదీ యాలని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇంతవరకు తాము కక్ష సాధింపు చర్య చేపట్టలేదు అన్నారు. ప్రశాంతం గా ఉన్న పులివెందుల వాతావరణాన్ని డిస్టర్బ్ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులను రెచ్చగొట్టిన దుష్ట శిక్షణ శిష్ట రక్షణ తప్పదని ఆయన హెచ్చరించారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన తెలుగుదేశం పార్టీ :ప్రజలకు ఉపయోగం లేని మహానాడు

### మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదే ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానా డు కార్యక్రమం ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం లోమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మూడు రోజులపాటు మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహిస్తున్నారని,ఆ మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ లో పరిశ్రమలు,అభివృద్ధి గురించి మాట్లాడతారని ప్రజలు వేచి చూశారని, ఏమిమాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. 100 కోట్లు ఖర్చుపెట్టి భారీ సెట్టింగ్లు ఏర్పాటు చేసి కేవలం జగన్మోహన్ రెడ్డిని తిట్టేందుకే మహానాడు కార్యక్రమాన్ని చేపడుతు న్నారు. గత ఎన్నికలలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఏడు స్థానాలు సాధించిందని రాబోయే ఎన్నికలలో కష్టపడి పది స్థానాలు సంపాదిస్తానని చంద్రబాబు చెప్పడంహాస్యాస్పదమన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి జిల్లాలో ఒక సీటు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. 12 నెలల వ్యవధి లోనే ప్రజలు ప్రభుత్వంపై బేజారిపోతున్నారన్నారు. సూపర్ సిక్స్ లు, దొంగ హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసగించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. అమ్మ ఒడి, ఉచిత బస్సు, రైతు భరోసా, 50 సంవత్సరాల కె పింఛన్, ఫీజు రిమెంబర్స్ మెంట్ ఇలా ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు. ఈసారి ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని ఆయన జోస్యం చెప్పారు. అలాగే పులివెందులలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహానాడు సందర్భంగా వైయస్సార్ విగ్రహాల చుట్టూ జెండాలు, తోరణాలు కట్టారని, వాటిని తొలగించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైకాపా నాయకులతో కలిసి అటు పోలీసులకు,కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కట్టిన తోరణాలు తొలగించాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు, కమిషనర్ ఒకరి మీద ఒకరు పెట్టుకొని తొలగించ కపోవడంతో చూడలేక వైకాపా నాయకులు ప్రజలు కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహం చుట్టూ ఉన్న తోరణాలను తొలగించారే తప్ప వాటిని తొక్క లేదని ఆయన తెలిపారు. అనవసరంగా రెచ్చగొట్టేందుకు తెలుగుదేశం నాయకులు పన్నాగం పన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల వైకాపా మండల కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్ వైకాపా నాయకులు బలరామిరెడ్డి, సాంబశివా రెడ్డి, విశ్వనాథరెడ్డి,బాబు రెడ్డి,పద్మనాభ రెడ్డి,మారుతి రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపకుడు నందమూరి తారక రామారావు

ప్రజాభూమి, వేంపల్లె



20వ శతాబ్దంలో తెలుగు ప్రజల సంక్షేమ అభివృద్ధికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు మహిళ అభ్యున్నతికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ఆధునికయుగా సంఘసంస్కర్తగా పిలవబడిన వాడే స్వర్గీయ నందమూరి తారక రామారావు అని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఆయన ప్రసంగిస్తూ 20 వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో నెలకొని ఉన్న అనేక సామాజిక రుగ్మతలకు నిర్మిలించడానికి కంకణ భక్తుడు అయిన వాడే నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఒకవైపు సినిమా రంగంలో అనేక సాంఘిక రాజకీయ చిత్రాల ద్వారా సమాజంలో ఉన్న అనేక దురాచారాలను పెరుగోత్తడముతో పాటు రాజకీయ రంగంలో కొంగ్రుత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టినవాడు తారక రామారావు ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు ముఖ్యంగా రెండు రూపాయల కిలో బియ్యం, ఆడవారికి తండ్రి ఆస్తిలో సగభాగం, రాజకీయంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు మొదలగునవి రామారావును ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా సంఘసంస్కర్తగా పిలవడానికి దోహదపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు కళాశాల అధ్యాపకేతర బృందం కూడా పాల్గొన్నారు.

## కాలువలలో కదలని మురుగు - పట్టించుకోని అధికారులు

### రోగాల బారిన పడుతున్నామంటున్న గ్రామ ప్రజలు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లె పంచాయతి కొత్తపల్లి గ్రామంలోని ప్రజలు సమస్య లతో సతమవుతమవుతున్నారు. కొత్తపల్లి గ్రామం లో కాలువలో సైతం మరుగునీరు చెత్తాచెదారాలు పేరుకుపోయిన వాటిని శుభ్రం చేసేవారే కరవ య్యారు అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కాలువలలో చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో దోమల వృద్ధి చెంది రోగాల బారిన పడాల్సి వస్తుం దని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో సైతం ఎక్కడ చూసినా మురుగునీరు పొంగిపొర్లుతు దుర్వాసనలు వెదజల్లుతున్నాయని వారంటున్నారు. అయినా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప గ్రామా లను పరిశుభ్రంగా ఉంచడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కాలువలో చెత్తాచెదారాలు ఉండడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయ ని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామాల అభివృ ద్ధికి నిధులు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించడం లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని వారంటున్నారు. అలాగే గ్రామంలోని వాటర్ ట్యాంక్ పాచి పట్టి ఉన్న అవే నీటిని గ్రామంలోని ఇళ్ళకు సరఫరా చేస్తున్నారు అని వారు వాపోతు న్నారు. అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని వారం టున్నారు. సంబంధిత అధికారులకు అనేకమార్లు చెప్పిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందిం చి కొత్తపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజల కోరుతున్నారు.

## కల్లిబొల్లి మాటలతో రోజుకో పథకానికిపాతర తాజాగాఇం టింటికి రేషన్ పంపిణీకి బ్రేక్

### చంద్రబాబుపై రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శ,

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కల్లిబొల్లి మాటలతో రోజుకో సంక్షేమ పథకానికి చంద్రబాబు సర్కార్ సమాధి కడుతోందని వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. అదే తరహాలో తాజాగా ఇంటింటికి రేషన్ సరఫరా పథకానికి రాష్ట్రంలోని కూటమి సర్కార్ పాతర వేస్తోందన్నారు. తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కొత్త కొత్త పథకాలకు రూపకల్పన చేస్తే చంద్రబాబు సీఎం అయ్యాక రోజుకో షాకు చూపి గత సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ ప్రజలకు దగా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ తీరుతో రాష్ట్ర ప్రజలు వైసీపీ సంక్షేమ పాలనను మరోసారి గుర్తుచేసుకొంటున్నార ని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలిచ్చి వాటిని అమలు చేయకపోగా వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఒక్కోక్కటిగా రద్దు చేస్తూ వస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు వస్తే సంక్షేమానికి పాతర ప్రజల జేబుకు చిల్లు అని తమ పార్టీ అధినేత వైయస్ జగన్ ఎన్నికలకు ముందు చెప్పిన ప్రతి మాట నేడు అక్షరాల నిజమవుతోందని ఆయన గుర్తుచేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలను అమలుచేసిన గొప్ప పాలకుడు వైయస్ జగన్ అని ఆయన కొనియాడ్డారు. ప్రజలకు సేవ చేయడమే కాదు వారికి మేలు చేయాలన్న చిత్తశుద్ధి అవసరమని, వాటిని ఆచరణలో చూపిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయలన్న చిత్తశుద్ధివున్న సీఎంను పోగోట్టుకొని దగా చేసే చంద్రబాబును తెచ్చుకొన్నామన్న బాధ ప్రజల్లో కనిపిస్తోందని చెప్పారు. ఎన్నికలు ఎపుడొచ్చిన వైసీపీని మరోసారి గెలిపించి చంద్రబాబు పెడుతున్న బాధలనుంచి విముక్తిపొందేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఎన్ టి ఆర్ జయంతి వేడుకలు

### విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించిన వక్కలగడ్డ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంటిడిపి మహానాడులో పాల్గొనేందుకు రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం ఉదయం కడప నగరము కు బయలుదేరారు. ఐందుగా దోర్నాల సెంటర్లో వున్న స్వర్గీయ ఎన్టీఆర్ 102 వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన విగ్రహానికి వక్కలగడ్డ పూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలలోనే రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కిందని గుర్తు చేశారు.ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతున్నారని ఆయన అన్నారు.మార్కాపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహానాడుకు పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్ తరలి వెళుతుందని ఆయన అన్నారు.రాష్ట్ర భవిష్యత్తుకు ఆశా కిరణం లోకేష్ అని, అందువల్ల టిడిపి క్యాడర్ అంతా యువ నేత లోకేష్ పార్టీ పగ్గాలు చేపట్టాలని ఆశిస్తుందని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు అన్నారు. వక్కలగడ్డ మల్లికార్జునరావు తో పాటు మహానాడు కు వెళ్లిన వారిలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మీ నారాయణ,పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం, నాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్, సయ్యద్ గఫార్, లఘువరపు శ్రీనివాస్ తదితర నాయకులు ఉన్నారు.

## పలు సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి డి ఆర్ సి సి నెంబర్ జీవీ నారాయణరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రైల్వే స్టేషన్ కు సంబందించిన అనేక విషయాలు మాట్లాడిన నారాయణ రెడ్డి, ముఖ్యంగా గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే ట్రైన్ ని అరుణాచలం వరకు పొడిగించమని కోరడమైనది అలానే మార్కాపురం పట్టణంలోని ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్కి పడమర దిక్కున బుకింగ్ కౌంటర్ తో పాటు పార్కింగ్ ఏరియాని కూడా ఏర్పాటు చేయాలని కోరడమైనది. శ్రీశైలం వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ఇప్పుడున్న పార్కింగ్ స్థలంలో జీబు/ కార్ స్టాండ్లలో మరిన్ని కార్లకు అనుమతులు మంజూరు చేయాలని కోరడమైనది.జెడ్ ఆర్ యు సి సిజోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్.) సభ్యునిగా ఎన్నికైన గాయం. వెంకట నారాయణ రెడ్డి.నిన్న గుంటూరు డి ఆర్ ఎంఆఫీస్ లోని కొండవీడు కాన్ఫరెన్స్ హాలులో జరిగిన డి ఆర్ సి సిసభ్యుల సమావేశానికి డిఆర్ఎమ్ గారు అధ్యక్షత వహించారు. అలాగే సీనియర్ డీసీఎం.గసెక్రటరీగా వ్యవహరించారు, ఇంకా అనేకమంది రైల్వే ఉన్నత స్థాయి అధికారులు మరియు డి ఆర్ సి సిసభ్యులు జెడ్ ఆర్ సీసీమెంబర్ను ఎన్నుకోవడం కోసం ఎన్నికల ప్రక్రియ చేపట్టగా అందులో నుంచి మార్కాపురం కు చెందిన డి ఆర్ సి సి నెంబర్ జీవీ నారాయణ రెడ్డి వోటింగ్ ప్రక్రియ ద్వారా ఎన్నికయ్యారు.గుంటూరు డివిజన్లోని డి ఆర్ యుసిసి సభ్యులు జెడ్ యు. సి సిసభ్యునిగా ఎన్నుకున్నందుకు వారందరికీ గాయం. వెంకట నారాయణ రెడ్డి ధన్యవాదములు తెలియజేసారు. అలానే ఈ పదవి ద్వారా మార్కాపురం లేదా గుంటూరు డివిజన్లోని రైల్వే ప్రయాణికుల సమస్యల పైన సికింద్రాబాద్ లోని జోనల్ కార్యాలయంలో జరగబోయే సమావేశంలో మాట్లాడడం జరుగుతుందని నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## దూదేకుల మస్తానయ్య సారధ్యంలో ఘనంగా ఎన్టీఆర్ 102.జయంతి వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని దూదేకుల మస్తానయ్య ఆఫీసులో స్వర్గీయ ఎన్టీఆర్ 102.వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. దూదేకుల మస్తానయ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలలోనే రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కిందని గుర్తు చేశారు.ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతున్నారని ఆయన అన్నారు.మార్కాపురం నియోజకవర్గంలో. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని వేడుకలు. ఘనంగా నిర్వహించడం జరిగింది..మహానాడుకు పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్ తరలి వెళుతుందని ఆయన అన్నారు.రాష్ట్ర భవిష్యత్తుకు ఆశా కిరణం లోకేష్ అని, అందువల్ల .టిడిపి క్యాడర్ అంతా యువ నేత లోకేష్ పార్టీ పగ్గాలు చేపట్టాలని ఆశిస్తుందని టీడీపీ. రాష్ట్ర నాయకులు దూదేకుల మస్తానయ్య అన్నారు.. ఈ కార్యక్రమంలో. బొంబాయి వలి. పందిళ్ళ నారాయణ. గురవయ్య.హుస్సేన్ .కాసిం .మీరావలి. కాసిం.సుబ్బారావు. కాశి .మళ్లీ. ప్రసాద్. వెంకట ప్రసాద్ .విద్యాసాగర్. శివ నారాయణ. మల్లికార్జున్. సత్య. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## రంగే తప్ప రుచి లేని పండ్లతో ఆరోగ్యానికి ప్రమాదం-అన్నీ తెలిసినా అందరిలోనూ ఉదాసీనతే







ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలో ఎటూ చూసినా మామిడి పండ్లు కనిపిస్తు న్నాయి. చూస్తే నోరూరేలా విగనిగలాడి పోతు న్నాయి. అలా అని కొని నోట్లో వేసుకుంటే పుల్లగా, కాస్త వెగటుగా ఉంటున్నాయి. పక్వానికి రాకముందే కాయల్ని కోసి, రసాయనాల వినియోగంతో వాటిని పండ్లుగా మార్చడం వల్ల కలిగే అనర్థానికి నిదర్శనమిది. మామిడి పండ్లు పూర్తిస్థాయిలో పక్వతతో పండితేనే మంచి రుచి ఉంటుందని తెలిసినా, వాటిని ముందుగానే కోసి, రసాయనాలతో పండించడం వల్ల రుచి ఉండదు సరికదా, ఆరోగ్యానికి హానికరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ ప్రక్రియ చట్ట ప్రకారం నేరం కూడా. అయినా వ్యాపారులకు ఇవేవీ పట్టవు. నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఉమ్మడి అనంతపురం జిల్లా సుమారు లక్షా 25 వేల ఎకరాల్లో మామిడి సాగవుతోంది. అయితే ఈ ఏడాది జిల్లాలో మామిడి దిగుబడి గణనీయంగా తగ్గింది. సాధారణంగా ఎకరాకు 16 టన్నుల వరకు దిగుబడి వచ్చేది. ఈ ఏడాది ఐదు నుంచి ఏడు టన్నుల వరకు దిగుబడి తగ్గింది. స్థానికంగా అమ్మడంతో పాటు ఇక్కడి నుంచి కర్నాటక రాష్ట్రం బెంగళూరు. శ్రీనివాస పుర, బీజాపూర్ తో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ తదితర నగరాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ ఏడాది మామిడి దిగుబడి తక్కువగా ఉంది. దీంతో ఎగుమతులు సైతం తగ్గినాయి. ఉన్న మామిడిని ఎప్పటిలాగానే పక్వానికి రాక ముందే పంటను కోసేస్తున్నారు. వాటిని ఆకర్షణీయంగా పండించేందుకు నిషేధిత రసాయనాలన్నీ వినియోగిస్తున్నారు. కార్బైడ్ దొరకని పక్షంలో పొరుగు దేశాల నుంచి దిగుమతి అయిన పౌడర్ రసాయనాలతో మామిడిని మగ్గిస్తున్నారు. దీంతో అమృత ఫలాలు కాస్తా విష ఫలాలుగా మారిపోతున్నాయి. ఈ తరహాలో పండించిన మామిడి పండ్లను తినడం ద్వారా జీర్ణక్రియ, క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది రైతులు తమ ఇళ్లలోనే ఒక గదిలో మామిడి కాయలను ఉంచి కాడ్ అగర బత్తి పొగ ద్వారా మగ్గిస్తారు. ఈ తరహాలో మామిడి కాయలను పండుగా తయారు చేయడం వల్ల త్వరగా పండు పక్వానికి వచ్చేయడం, తక్కువ ఖర్చుతో కూడుకోవడంతో అందరూ దీనినే అనుసరిస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. దీనికి కనీసం 3 నెలల జైలు, రూ. లక్ష జరిమానా విధించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీనిని అనుసరించి అధికారులు తనిఖీలు చేసి పక్వానికి రాక ముందే రసాయానలతో మామిడిని పండిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికి అధికారులు ఎవరూ తనిఖీలు చేయడం లేదు. ముఖ్యంగా రైతులు పండించిన కాయలను పక్వానికి పచ్చినప్పుడే కోత కోసిన కాయలను వారికి, అనుకూలంగా ఉన్నట్లయితే బోదగడ్డి. వరిగడ్డి వేసి మాగించే విధానాలు పాటిస్తే మంచిది. రైతులకు అనుకూలంగా లేకపోతే కాయలను మగ్గించేం దుకు ప్రభుత్వమే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు రైపనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అనంతపురం మార్కెట్ యార్డులో పండ్లు మగ్గించేందుకు మూడు ఛాంబర్స్ ఉన్నాయి కదిరి, గుత్తి, కళ్యాణదుర్గం, మార్కెట్ యార్డులలో ఒక్కొక్కటికిగా నిర్వహిస్తున్నారు ఈ విధానంతో పండ్లను మగ్గిస్తే ప్రజలకు ఆరోగ్య పరంగా సమస్యలు తలెత్తవు, రైతులు పండించిన ఉద్యాన ఉత్పత్తులు మామిడితో పాటు సపోటా, అరటి, కర్బూజా, ఫైనాఫిల్, బొప్పాయి వంటి వాటికి మగ్గించేందుకు ఈ కేంద్రాలను వినియోగించుకొనే అవకాశాలున్నాయి. కాయలను కోసినప్పుడే పక్వానికి వచ్చిన సమయంలో కోత కోసుకొనే విధంగా ఆ శాఖ అధికారులు సలహాలను ఇస్తున్నారు.

**ఈ పండ్లుతింటే రోగాలే....**

కార్బే తదితర రసాయనంతో పాటు చైనాకు చెందిన రసాయనాలతో మగ్గిస్తున్న పండ్లను తింటే క్యాన్సర్, మూత్రపిండ వ్యాధులు జీర్ణకోశ వ్యాధులు తదితర వ్యాధుల భారిన పడుతారని వైద్యనిపుణుల హెచ్చరిస్తున్నారు. ఇవన్ని తెలిపినా కంటికి ఇంపుగా కనిపిస్తే చాలా కొనుక్కొని తింటున్నాము. తనిఖీ అధికారులు అడపా దడపా తనిఖీలు చేసి చేతులు దులుపుకొని వెళ్లిపోతున్నారే తప్పా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో వ్యాపారస్థుల ఆగడాలకు అడ్డూ అదుపులేదు. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారుల మీద సరైన చర్యలు లేకపోవడంతోనే ఎవరిలా పోతే మాకేంటి ఏదో కాలం వెళ్లబుచ్చుతున్నాము. కేసులు పెడితే వచ్చేలాభం ఏముందన్న ధోరణితో అధికారులు మామూళ్లు పుచ్చుకొని వెళుతున్నారు.

వ్యత్యాసం గుర్తించడం సులభమే...

సహజంగా పండిన మామిడి పండు, రసాయనాలతో మగ్గించిన మామిడి పండ్లను గుర్తించడంలో ఒక సులువైన మార్గం ఉంది. సహజంగా పండిన మామిడి పండును నీటిలో వేస్తే అది మునిగుతుంది. అదే రసాయనాలతో మగ్గించిన పండు అయితే పండు పెద్దది అయినప్పటికీ, బరువుతో ఉన్నా అది నీటిలో తేలుతుందని రైతులు అంటున్నారు. అంతే కాకుండా సహజంగా పండిన మామిడి పండు అయితే దాని బొడ్డు వద్ద వాసన చూస్తే రుచికరమైన వాసన వస్తుంది. అది రసాయనంతో పండిస్తే అటువంటి సువాసన రాదు.

అధికారులు కేసులు పెట్టే అధికారం వున్నా పెట్టడం లేదు.....

రసాయనాలతో పండ్లను మాగించే వారిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారుల, సీనియర్ ఫుడ్ ఇన్ స్పెక్టర్లు కేసులు పెట్టే అవకాశం ప్రభుత్వం కల్పించింది. రసాయనాల ద్వారా పండ్లు మగ్గిస్తే ఏడాది పాటు జైలుశిక్ష, రూ.5 లక్షలు జరిమానా విధించే విధంగా వ్యవహరించాలని కోర్టు ఆదేశించింది. రెవెన్యూ, పోలీసులు సైతం పండ్లను రసాయనంతో మగ్గిస్తే కేసులు పెట్టవచ్చు, అయినప్పటికి శాఖల మధ్య సమన్వయ లోపంతో, పండ్ల వ్యాపారులను ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు అందరూ ఒక్క సారిగా పండ్ల వ్యాపారులపై తనిఖీలు ముమ్మరం చేస్తే పెద్ద మాఫియా బయట పడుతుంది.

ధర అధికమే

మార్కెట్ లో మామిడి పండ్ల ధర కాస్త అధికంగానే ఉంది. ఈ ప్రాంతంలో ఎక్కువగా లభించే బేనిష మామిడిపళ్లు కిలో రూ.80 నుంచి 110 వరకు విక్రయిస్తున్నారు. మల్లిక మామిడిపళ్ళు కిలో రూ.160, మలగూబ మామిడిపళ్లు కిలో రూ.140 నుంచి రూ.180 వరకు విక్రయిస్తున్నారు. రసపూరి మామిడిపళ్లు కిలో రూ. 150 నుంచి రూ.180 వరకు విక్రయిస్తున్నారు. ఇతర జాతుల పండ్లు రూ.110 వరకు అమ్ముతున్నారు.

రసాయనాలతో మగ్గిస్తే దుష్ఫరిణామాలు

డాక్టర్ వెంకట రమణ నాయక్ ఫిజిషియన్

ప్రస్తుతం మార్కెట్ లో విగనిగలాడుతూ కనిపిస్తున్న మామిడి పండు అన్ని పక్వానికి వచ్చి మగ్గినవి కాదు. పలు రకాల రసాయనాలు కలిపి మగ్గ బెడుతున్నారు. వీటివల్ల అనేక రకాలైన సమస్యలు తలెత్తుతాయి. గ్యాస్టిక్, చర్మ సమస్యలు, ఆక్సిజన్ లెవెల్స్ తగ్గి పోవడం, నరాలకు సంబంధించిన సమస్యలు సాధారణంగా వస్తుంటాయి. అదే పనిగా రసాయనాలతో మగ్గపెట్టిన మామిడి పండ్లను అధికంగా తింటే క్యాన్సర్, కిడ్నీ సమస్యలు, లివర్ సమస్యలు వస్తాయి. రసాయనాలతో మగ్గపెట్టిన మామిడి పండ్లను తినకపో వదం చాలా మంచిది.

## పులివెందులలో టిడిపి జెండాలు, తోరణాల వివాదం

### జెండాలను తొలగించిన వైకాపా, జెండాలను మరలా ఏర్పాటుచేసిన టిడిపి మోహరించిన ఇరు పార్టీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో టిడిపి జెండాలు, తోరణా ల వివాదం బుధవారం ఉద్రిక్తతకు దారితీసింది. తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్య క్రమం సందర్భంగా పట్టణంలోని కూడళ్లలోని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు జెండాలు, తోరణా లు ఏర్పాటు చేశారు. అయితే రాజశేఖర్ రెడ్డి విగ్రహం కనపడకుండా తోరణాలు ఏర్పాటు చేశా రని వాటిని తొలగించాలని వైకాపా నాయకులు డిఎస్పి, కమిషనర్,పోలీసులకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. జెండాలు,తోరణాలు తొలగించాల్సిన అధికారులు ఒకరి మీద ఒకరు పెట్టుకుంటూ తొలగించకపోవడంతో కొందరు వైకాపా నాయకులు వైయస్సార్ విగ్రహం చుట్టూ ఉన్న తోరణాలను తొలగింప చేశారు. దీంతో ఆగ్రహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరల తెలుగుదేశం జెండాలు, తోరణాలను ఏర్పాటు చేశారు. జెండాలు తోరణాలు మరలా ఏర్పాటు చేశారని తెలుసుకున్న వైకాపా నాయకులు జెండా లు, తోరణాలు తొలగించేందుకు ముందుగా వైకాపా కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకున్నారు. దీంతో అటు వైకాపా ఇటు టిడిపి కార్యాలయాలలో నాయకులు భారీగా చేరుకోవడంతో ఎప్పుడు ఏమి జరుగుతాదో అని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్ర నాయకులు, పోలీసులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమనిగింది.

## న్యాయస్థానంలో నీటి సమస్య పరిష్కారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పశుసంవర్ధక శాఖ ప్రాంగణంలో నిర్వహిస్తున్న న్యాయస్థానాల సముదాయంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, స్పెషల్ కోర్టులలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కారమైంది. స్థానిక న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పలు న్యాయవాదుల సహకారంతో న్యాయస్థానంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించారు. చాలా రోజులుగా న్యాయస్థానంలో నీటి సమస్య కారణంగా అటు కక్షిదారులు ఇటు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ మేరకు బోరుకు మరమ్మతులు చేయించి నూతనంగా మోటారు, పైపులను ఏర్పాటు చేయించి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరుప్ప బోర్ స్విచ్ ఆన్ చేశారు. నీటి సమస్య పరిష్కారానికి సహకరించిన న్యాయస్థానాల సిబ్బంది, న్యాయవాదులకు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కర్త ఎన్టీఆర్

### -ఘన నివాళులు అర్పించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ తారక రామారావు విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి పూలమాల వేసి అంజలి ఘటించారు. బాలికల విద్య ప్రత్యేక శ్రద్ధ వహించి, హిందూపురంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు డాక్టర్ నందమూరి తారక రామారావు కృషి చేయడంతోనే కళాశాల స్థాపించబడిందని, ఈ కళాశాల ఏర్పాటువల్ల సత్యసాయి జిల్లా మాత్రమే కాకుండా రాయలసీమ లోని ఇతర జిల్లాల నుంచి కూడా గ్రామీణ ప్రాంతాల విద్యార్థినిలు చదువుకోవడానికి అవకాశం కలుగుతోందని డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు ఎల్.ఆర్.రమేష్, భోజప్ప, శ్రీధర్, ప్రకాశరావు, రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677